Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests — Summaries & Previous Years Questions/Answers available. Prospectus Free. Apply Account Test Institute, Post — 700 Madras-9.

WANTED

డ్రాయింగు& అగ్రికల్చర్ ఇన్స్ట్రక్టర్స్ గను, ఫీల్డ్ మెన్ II గను, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రేడ్—3 గను, మెస్త్రీలు ఉద్యోగములకు 3 నెలల శిక్షణ పొంది అంధ్రా గవర్నమెంటు జరుపు పరీక్షలు పాసయినటుకు 8 క్లాసు—పాసు, ఎస్.ఎస్.సి. లోపు విద్యార్థులు గల అభ్యర్థనీ అభ్యర్థులమండి 20—4—71 తేదీలోగా దంపాలన్నారు కోరబడుచున్నవి. వాళ్ళలు మార్కెట్ స్కూలర్‌షిప్పు మరియు ఉద్యోగం గ్యారంటీ మొగ్గ అనుకూలములు గలవు. మిగిలిన బ్రాంచిలు త్వరలో తెలుపబడును.

1. తిరుకోడ్— అనంతపురం. 2. మెయిన్‌రోడ్—అమలాపురం. 3. కాకినాడ. 4. మరాటిపాలం— ఒంగోలు. 5. రాజేంద్ర నగర్ పోస్టాఫీసువద్ద— గుడివాడ. 6. మచిలీపట్నం. 7. వర్తకరావుపేట. 8. విశాఖపట్నం. 9. కడప. 10. భీమవరం. 11. విజయవాడ. 12. నెల్లూరు. 13. నంద్యాల. 14 చిత్తూరు మొగ్గ సెంటర్లలో చేరువారు అప్లికేషన్ ప్రాస్పెక్టస్సు దిగువపేర్కొనబడిన మొత్తపు రు. 1—50 ఎం. ఒ. చేసి పొందవలెను.

S. V. Ag. I. INSTITUTE,
RamaRao Pet, Kaki nada-4.

శ్రీశైలదేవస్థానము, శ్రీశైలం.

టెండరు నోటీసు

శ్రీశైల దేవస్థానం ట్రాన్సుపోర్టుకు సంబంధించిన పాత టయర్లు 9.00 x 20 సైజు సుమారు 300 (మూడు వందలు) టయర్లు, 8.25 x 20 సైజు 120 (నూట ఇరువది) టయర్లు అమ్ముటకు సిద్ధముగానున్నవి. సదరు టయర్లు కొనుటకు గాను సీలు వేసిన టెండర్లు శ్రీశైల దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి కోరబడుచున్నవి. కొనుగోలు చేయదలచిన వారు 9.00 x 20 సైజు టయరుకు, 8.25 x 20 సైజు టయరుకు ఒక్కొక్క దానికి వారు యిచ్చు ధరను తెలుపుతూ కవరులోపుంచి సీలువేసి 15—4—71 తేదీ సాయంత్రము 3 గంటలలోగా అందునట్లు పంపవలెను. అదే రోజు సాయంత్రం 5—00 గంటలకు అందుబాటులోవున్న టెండరుదార్ల యెదుట సీల్డు టెండరు కవర్లు తెరువబడును. నిర్ణీత కాలము దాటి వచ్చిన టెండర్లు అంగీకరింపబడవు.

ప్రతి టెండరుదారు టెండరు ఫారము తోపాటు డిపాజిటుగా 100/— శ్రీశైల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పేర stateBack of India. S.V. olony లోగాని లేక ఆంధ్రా బ్యాంకు శ్రీశైలము పేరుగాని క్రాసుచేసిన బ్యాంకు డ్రాఫ్ట్‌లు పంపవలెను. ధరావత్తుగా రు. 100 పంపని టెండర్లు అంగీకరించబడవు, ఒప్పుకొన్న టెండరుదారుని ధరావత్తు తప్ప తక్కిన ధరావత్తులు వాపసు చేయబడును. సరి అయిన ధర రాలేదని తోచిన యెడల టెండర్లు నిరాకరించుటకు ఇ. ఒ. గారికి అధికారము గలదు.

(సం) బి. గోవిందరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, శ్రీశైలదేవస్థానం
శ్రీశైలము, 13—3—71

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

చీఫ్ ఇంజనీర్, సదరన్ జోన్, పోస్టు బాక్సు నెం. 1 పూణా—1 వారి నుండి ఈ క్రింది పనులకు సెంట్రల్ 30—3—71 తేదీ వరకు కోరబడుచున్నారు.

1. విశాఖపట్నం వద్ద పరిధిలో మార్టర్ ఫైరింగ్ రేంజ్ (ట్రాన్సిట్ క్యాంపు స్టేషన్ కట్టుటకు, అంచనా మొత్తం రూ. 3.46 లక్షలు
2. విశాఖపట్నములో ఇన్ కోర్ కేంద్ర ఇంటర్ కేంద్ర పనులు, వస్తువు ఏర్‌కండిషనింగ్ స్ప్లిట్ యూనిట్లు అమర్చుట అంచనా మొత్తం రూ. 4.32 లక్షలు

వివరములకు ఇండెంట్ నెం. 683 [1219]/70 చూడవలెను.

అంధ్రాయూనివర్శిటీ వాల్తేరు

No. a IV (1)/1(49/71 19-3-71

టెండరు నోటీసు

అంధ్రా యూనివర్శిటీ వార్డ్ కాంపస్ నందు ఎలివేటెడ్ ఆర్. సి. సి. రిజర్వాయరు నిర్మించు పనికి సీలువేసిన టెండర్లను రిజిస్ట్రార్,

స్వతంత్ర దేశంగా తూర్పు పాకిస్తాన్

అజ్ఞాత రేడియో ద్వారా షేక్ ప్రకటన

ఉద్యమం అణచివేతకు యాహ్యాఖాన్ ఉత్తర్వు

అగర్తలా, మార్చి 28:

తూర్పు పాకిస్తాన్‌ను సర్వ స్వతంత్ర ప్రతిపత్తిగల "బంగ్లా దేశ్"గా మొన్నరాత్రి షేక్‌ముజిబుర్‌రహ్మాన్ ప్రకటించారు.

ఈ విషయాన్ని స్వతంత్ర బంగ్లా దేశ్‌వాణి అనే పేరుగల అజ్ఞాత రేడియో కేంద్రం మొన్న రాత్రి ప్రసారం చేసింది.

7.5 కోట్ల తూర్పు పాక్ ప్రజలు ఇకనైనా స్వతంత్ర బంగ్లాదేశ్ పౌరులుగా ఉండగలరని షేక్ ముజిబుర్ ప్రకటించినట్లు ఆ ప్రసారంలో స్పష్టం చేయబడింది.

పాక్ అధ్యక్షుడు మొన్న కరాచీ రేడియోలో ప్రసంగిస్తూ తూర్పు పాకిస్తాన్‌లో ప్రభుత్వాధికారాన్ని పూర్తిగా పునరుద్ధరించటానికి సర్వ చర్యలు గైకొనవలసిందిగా సైన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

తూర్పు పాకిస్తానులోని శాసనోల్లంఘన ఉద్యమాన్ని అణచివేయవలసిందిగా ఆయన సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

చిట్టగాంగ్, కొమిల్లా, షిట్టాట్, జెస్సోర్, బారిసల్, బంగ్లాలలో గల పశ్చిమ పాకిస్తాన్ సైనిక దళాలను తూర్పు బెంగాల్ తిరుగుబాటు విభాగం, తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు చుట్టుముట్టినట్లు కూడా బంగ్లాదేశ్ వాణి ప్రసారం చేసింది. ఆ ప్రాంతాలలో భారీ యుద్ధం పోరాటం సాగుతోందట.

స్వాతంత్ర్యం కోసం పోరాటం జరుపుతున్న షేక్ ముజిబుర్‌కు అండగా తూర్పు బెంగాల్ పోలీసు విభాగం, తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు విడిచి ఉన్నాయని తూర్పు పాకిస్తానులోని ఉత్తర ప్రాంతంలో ఒకచోట వెలకొల్పబడినట్లు భావించబడుతున్న ఒక అజ్ఞాత రేడియో కేంద్రం ప్రసారం చేసింది.

శత్రు సేనలతో చివరి సైనికుడు తొలగింపబడేవరకు ప్రజలు పోరాటం సాగించాలని యీ రేడియో ఉద్బోధించింది.

స్వతంత్ర బంగ్లాదేశ్‌కు షేక్ ముజిబుర్ సర్వాధికారి వాయుకుడు. ఆయన ఆజ్ఞలు ప్రజలలో ప్రతి ఒక్కరూ శిరసావహించాలి. పశ్చిమ పాకిస్తాన్ అమలుజరుపుతున్న కటిన నియంత్రణత్వంనుండి బంగ్లాదేశ్‌ను రక్షించటానికి షేక్ ఆజ్ఞలను ప్రజలు శిరసావహించాలని రేడియో కేంద్రం కోరింది.

తూర్పు పాకిస్తాన్ అంతటా స్వతంత్ర బంగ్లాదేశ్ పతాకాలు ఎగురుతున్నవి. ఆవామీ లీగ్ నాయకత్వాన కొట్లాడి ప్రజలు ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారు. శత్రువులు విధ్వంసాన్ని సైనిక కాముర్పు ప్రజలు అవమానించారు. ప్రజలు చేతికందిన ఆయుధాలతో ఇళ్లనుండి బయటికి వచ్చి పశ్చిమ పాకిస్తాన్ సేనలను ప్రతిఘటించాలి అని ఆ రేడియో కోరింది.

నిన్న తూర్పు పాకిస్తాన్ అంతటా ప్రజలు హర్తాల్ జరపాలని అజ్ఞాత రేడియో కేంద్రం కోరింది. తూర్పు బెంగాల్ పోలీసు దళాలనుండి షేక్‌కు లభించే బలంవలన చివరికి షేక్ ముజిబుర్‌కే విజయం చేకూరుతుందని ఆ ప్రసారములో పేర్కొన్నారు.

బడుతున్న బంగ్లాదేశ్ ప్రజలకు పూర్తి నైతికమద్దతు మద్దతులు ఇవ్వాలని లోక్‌సభలో వామపక్ష పక్షాలు ప్రభుత్వాన్ని కోరాయి. శ్రీ ముజఫర్‌అహ్మద్ ప్రారంభించిన స్వాతంత్ర్య ఉద్యమానికి అంతర్జాతీయ మద్దతు సంపాదించడానికి కూడా భారత ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు.

బంగ్లాదేశ్‌లో ఉద్యమం పడుతున్న షేక్ ఆయన అనుచరులు బహుశా సత్యాగ్రహం చేయబడుతారేమోనని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా అనుమానం వ్యక్తం చేశారు.

ఈ అంశాన్ని లేవనెత్తిన సి. ఎస్. పి. పక్షనేత శ్రీ సుబోధ్‌గుహ ప్రసంగిస్తూ పాకిస్తాన్‌కు సైనిక రవాణాకు అనుమతి ఇవ్వరాదని సీపీఐ కోరాలని అన్నారు. బంగ్లాదేశ్ సమస్య చాలా ముఖ్యమైనదనీ ప్రభుత్వం తీర్మానం చేయవలసిందనీ ఆయన గట్టిగా కోరారు.

శ్రీ మోర్‌కు నైతిక బలాన్ని అందజేయాలని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ బహదూర్ ప్రసంగిస్తూ బంగ్లాదేశ్ పరిస్థితిని ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదనీ, త్వరలో ఒక ప్రకటన జారీ చేయగలదని హామీ యిచ్చారు.

షేక్ కొరకు గాలింపు

గౌహతి, మార్చి 28: పశ్చిమ పాకిస్తాన్ సైనికులు షేక్‌ముజిబుర్ రెహమాన్ కోసరం గాలింపు జరుపుతున్నట్లు ఇక్కడకు వార్తలు అందాయి. ముజిబుర్ రహ్మాన్ అజ్ఞాతంలోకి వెళ్లారు.

పాలం విమానాశ్రయంలో ప్రమాదం: ఇద్దరి మృతి

లోక్‌సభలో నాయిదా తీర్మానం తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 28: పాలం విమానాశ్రయంలో విన్న బోయింగ్ విమానం కెరటి ఒకటి పేలిపోయిన కారణంగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు ఇద్దరు మరణించడంపై చర్చ జరగాలని లోక్ సభలో, నేడు మిత్రవారి కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ కల్యాణసుందరం ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని సభాపతి శ్రీ ధిల్లాన్ తిరస్కరించారు.

ఒక ప్రమాదంలో ఈ మరణాలు సంభవించాయని చెప్తూ, ప్రమాదం కారణంగా సభ నాయిదా వేయాల్సి భావంతో దీనిని పరిశీలించలేమని సభాపతి తెప్పారు.

శ్రీ కళ్యాణసుందరం మాట్లాడుతూ ప్రమాదంలో ఈ మరణాలు సంభవించలేదనీ ఎంబర్‌లైన్స్‌లో లాకవుట్‌వల్ల ఉన్నతాధికారులు డైవందిని విధులను నిర్వహించవలసి వస్తున్నదనీ అన్నారు.

ఇలాంటి సందర్భాలలో మంత్రి ఒక ప్రకటన చేయడం అవాలమని సీ. పీ. ఐ. నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా చెప్పారు.

శ్రీ గుప్తాతో సభాపతి నిశీభవిస్తూ, మంత్రి ప్రకటన చేయగలరనే ఆశిస్తున్నామన్నారు.

ఎన్నికలలో అవకతవకలు

సభాపతికి కచ్చాప్ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 28: ఇటీవలి మధ్యంతర ఎన్నికలలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు అఖిలపక్ష సంఘాన్ని నియమించాలని లోక్‌సభ సభ్యుడు శ్రీ హనుమంచంద్ కచ్చాప్(జనసంఘం) మొన్న సభాపతికి విజ్ఞప్తి చేస్తూ ఒక లేఖ వ్రాశారు.

ఈ విషయంలో సభాపతి గట్టి చర్యలు తీసుకోవకపోతే ఈ నెల 29వ తేదీ నుంచి లోకసభలోనే సత్యాగ్రహం ప్రారంభించగలనని శ్రీ కచ్చాప్ తెలియజేశారు.

ముజిబుర్‌కు నైతిక మద్దతు: లోకసభలో ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 28: పశ్చిమ పాకిస్తాన్ తీసుకుంటే నిర్బంధ్యంగా వాత్య చేయ.

రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికల వ్యవహారం

ఇంకా ఢిల్లీ అనుమతి లభించ లేదట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్రంలో శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరపడానికి ఢిల్లీనుంచి ఇంకా రాష్ట్ర అనుమతి లభించలేదట్లు కన్పించింది. ముఖ్యమంత్రి ఎన్నికల సంగతి గురించి ప్రధాని మంత్రితో చర్చించి, ప్రస్తావించినప్పుడు తమకు అభ్యంతరము లేదు అనుమతి తమ మిత్రులను సంప్రదించి తెలియజేస్తామని చెప్పారని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

పార్లమెంటరీ బోర్డు మూడు రోజులుగా సమావేశం అవుతున్నా ఇంకా ఈ విషయం చర్చించిన సూచన కానరాదు. మంత్రివర్గం మళ్లీ సమావేశం అవుతోంది. ఆలోగా ఢిల్లీ నుంచి అనుమతి రావచ్చునని ముఖ్యమంత్రి అనుకుంటున్నట్లు చెబుతున్నారు. తెలంగాణా మంత్రులు ముఖ్యమంత్రిని కలిసినప్పుడు ప్రధాని అభ్యంతరం లేదని చెప్పినా ఇంకా ఢిల్లీ నుండి వచ్చినదేమీ రాలేదని ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది.

భద్రతా సిబ్బందికి పశ్చిమబెంగాల్ హెచ్చరిక

కలకత్తా, మార్చి 28: తూర్పు పాకిస్తానులో అంతర్యుద్ధం ప్రారంభమైనట్లు వార్తలు అందిన దరిమిలా దానితో (తూర్పు పాకిస్తానుతో) 1349 కి.మీ. మేరగల పశ్చిమ సరిహద్దు పొడవునా భద్రతా సిబ్బందికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హెచ్చరిక చేసిందని అధికార ప్రతినిధి ఒకరు శుక్రవారం చెప్పారు.

అయితే సరిహద్దు ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఒక వార్తాసంస్థ అందజేసిన సమాచారం నిజానే తూర్పు పాకిస్తానులో సంఘటనలను గూర్చి తమకు ఎట్టి నివేదికలు తెలియవని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాను తుపాను బాధితుల సహాయార్థం భారతదేశంనుంచి పడే సామగ్రులను తీసుకువెళ్లడానికి హరిదాస్‌పూర్ దాకా పడ్డాను పాకిస్తానీ ట్రక్కులు నిన్న రాత్రి దరి తెలిసింది. అందువల్ల మళ్లీ ఉత్తర్వులు అందేవరకు ఏ సామగ్రులు పంపరాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రజాసమితి అధ్యక్ష పదవి

చెన్నారెడ్డి అభ్యర్థిత్వం మాత్రమే దాఖలు

హైదరాబాద్, మార్చి 28: తెలంగాణా ప్రజాసమితి అధ్యక్ష పదవి ఎన్నికల సందర్భంగా అభ్యర్థి పత్రాలకు రాబోయే లోజనున మార్చి 25 న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అభ్యర్థిత్వం మాత్రమే రిటర్నింగ్ అధికారి శ్రీ మూకల నరోత్తమ రెడ్డికి అందింది.

ఆయన ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తారు.

మైసూరులో తాత్కాలికంగా రాష్ట్రపతిపాలనకు గవర్నర్ సిఫార్సు

బెంగుళూరు, మార్చి 28

మైసూరు గవర్నర్ శ్రీ ధర్మవీర మొన్న రాష్ట్ర శాసనసభను తాత్కాలికంగా రద్దు చేస్తూ రాష్ట్రపతికి సిఫారసు చేశారు. రాష్ట్రంలో సుస్థిర మంత్రివర్గం ఏర్పాటుకు వీలుగా, రాజకీయ పరిస్థితి చక్కబడేవరకు స్వల్ప కాలంపాటు రాష్ట్రపతి పాలనను విధించాలని కూడా ఆయన శిఫారసు చేశారు.

గవర్నర్ నిన్న సాయంకాలం పలువురితో మాట్లాడుతూ తన సిఫారసులను ప్రత్యేక దూత ద్వారా మొన్న సాయంకాలానికే రాష్ట్రపతికి అందేలా పంపించానని చెప్పారు. నైజామాలకు సంబంధించిన కోట్ అప్ అకౌంట్ ఈ నెలాఖరులోగా ఆమోదించబడగలదని తాము ఆశిస్తున్నామన్నారు. రాష్ట్రపతి పాలనలో స్వల్ప కాలం పాటు రాష్ట్రపతిపాలన విధించమన్నారన్న వార్తను మొన్నసాయంకాలం గవర్నర్‌ను కలుసుకున్న ఎస్. ఎస్. పి. శాసన సభ్యుడు శ్రీ ఎం. నాగప్ప మరి ఇద్దరు నాయకులు కూడా ధ్రువీకరించారు. సంస్థా కాంగ్రెస్ కుట్రతో ఎస్. ఎస్. పి. నాయకత్వాన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి తమకు అనుమతిలాన్నట్టు వలసిందిగా వారు గవర్నర్‌ను తిరిగి కోరారు.

రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలగడం పై రాష్ట్ర శాసనసభ సమావేశాలు తాత్కాలికంగా రద్దు చేయబడినందు గడువు ఆధారపడి వుంటుందని గవర్నర్ విలేకరులకు చెప్పారు. శ్రీ నాగప్ప మరో ఇద్దరు సభ్యులు శ్రీ వటల్ నాగరాజ, శ్రీ బి. ఎస్. నారాయణస్వామి తమను కలుసుకొని తమకు 100 మంది సభ్యుల మద్దతు వున్నదని మరో ఎనిమిది తొమ్మిది మంది సభ్యులు చేర్లమ విన్న తెలియజేయగలమని చెప్పారని ఆయన అన్నారు. వారు అందజేసిన లేఖల ప్రకారం సంస్థా కాంగ్రెస్‌వర్గం తమ తరఫున గల 90 మంది సభ్యుల మద్దతును వాగ్దానం చేసింది.

మైసూరు రాష్ట్రంలో తొలిసారిగా ఉగాదివాడు రాష్ట్రపతిపాలన విధించబడుతుందా అని అడుగగా అది తుభదినమని శ్రీ ధర్మవీర వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతిపాలనను మీకు ఇష్టమేనా ఒక విలేకరి ప్రశ్నించారు. అత్యవసర పరిస్థితిలో రాష్ట్రం పరిపాలనకు రాష్ట్రపతిపాలన అవసరమని, అలాకాని పక్షంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచేత ఎన్నుకోబడి, ప్రభుత్వం ఉండాలని గవర్నరు సమాధానమిచ్చారు. రాష్ట్రపతి తరఫున తాను పరిపాలన చేయాలంటే ఇబ్బందులు ఉంటాయని తాను అనుకోడం లేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొత్త కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పాటు గురించి కాంగ్రెసు శాసనసభ పక్షం నాయకుడు శ్రీ హెచ్. సిద్ధవీరప్ప తనకు ఇంతవరకు ఏమీ చెప్పలేదనీ గవర్నరు అన్నారు.

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు మొన్న న్యూఢిల్లీలో సమావేశమై మైసూరు వ్యవహారాన్ని గురించి చర్చించింది. ఈ సమావేశంలో జరిగిన సంభాషణలనుబట్టి మైసూరు రాష్ట్రంలో శాసనసభ సమావేశాలను తాత్కాలికంగా రద్దు చేసి, కొద్ది కాలంపాటు రాష్ట్రపతిపాలనను విధించడం శ్రేయస్కరమని తెలిసింది.

---:o:---

పార్టీనుండి మహారాష్ట్ర సంస్థా కాంగ్రెసు నాయకుల సస్పెన్షన్

పూణా, మార్చి 28 మహారాష్ట్ర సంస్థా కాంగ్రెసు పార్టి అధ్యక్షుడు శ్రీ ఏ. ఎం. వాయక్‌సంబాల్కర్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జైసింగ్‌పాడ్‌సు, మరో యిద్దరు ఉపాధ్యక్షులతో సహా అయిదుగురు సీనియర్ సభ్యులను పార్టినుండి సస్పెండు చేశారు.

లాటరీల నిషేధానికి బిల్లు

రాజ్యసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 28: రాష్ట్రప్రభుత్వాలు నిర్వహిస్తున్న లాటరీలను నిషేధించే ఒక బిల్లును మొన్న రాజ్యసభలో శ్రీ డి. ఎల్. సేన్‌గుప్త (ఇండి) ప్రతిపాదించారు.

లాటరీలు, జూదాలు ఒకటేనని, పరాయికి అలవాటు పడేటట్లుగా ప్రజలు లాటరీలకు అలవాటుపడతారనీ యీ బిల్లు ఉద్దేశాలలో పేర్కొన్నారు. పన్నులను విధించడానికిరాష్ట్ర ప్రభుత్వాలు వంకోచిస్తున్నాయి. కాని లాటరీల నిర్వహణకు ముందుకు వస్తున్నాయన్నారు.

ప్రాథమిక హక్కులను మరించే అధికారాన్ని పార్లమెంటుకు తిరిగి యిచ్చే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా శ్రీ సేన్‌గుప్త ప్రతిపాదించారు.

పోస్టుద్వారా హిందీ నేర్పండి

భారత ప్రభుత్వం 1968 మార్చి నుండి, ఉత్తర, దక్షిణ్ణ్యత్తరముల ద్వారా హిందీ బోధించు ఒక పథకమును ప్రారంభించి ంది. ఈ కోర్సు యొక్క 4 వ సెక్షన్ 1971 జూలై 1 వ తేదీ నుంచి ప్రారంభించబడును. హిందీ నేర్చుకోదలచిన వారికి 15 రోజులకొక పర్యాయ పర్యీకరణ పాఠాలు, సమాధాన పత్రాలు, తత్ సంబంధమైన సాహిత్యం, గైడు నోట్సు ద్వారా బోధన లభించును. ఈ బోధన ఇంగ్లీషులో వుండును.

ప్రారంభకులకు హిందీ ప్రవేశ తరగతి వ్యవధి 2 సంవత్సరములు. రెండవ సంవత్సరం అంతములో దేశములోని వివిధ కేంద్రములలో పరీక్షలు నిర్వహించబడును. దేశంలో నివసించెడి విద్యార్థులనుండి రు. 20/— (రు.5/—ప్రవేశ రుసుము మరియు రు. 15 —లు బోధనా రుసుము) లు సంవత్సరమునకు నామమాత్రంగా వసూలు చేయబడును. ఈ రుసుములను డైరెక్టర్, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ వారి పేరున క్రాసు చేయబడిన, ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా తెల్లించవలెను. ప్రవేశ పత్రములు ప్రాస్పెక్టస్ మొదలయినవి, ఆసిస్టెంటు డైరెక్టరు (CC) సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ కరస్పాండెంట్స్ కోర్సు డిపార్టుమెంటు [విద్యాయువజన సేవ మంత్రిత్వం] వెస్టు బ్లాక్ నెం. 7, ఆర్. కె. పురం, న్యూఢిల్లీ—22 వారి వద్ద లభించును.

నిర్ణీత రుసుములు రు. 20 లతో, దరఖాస్తు ఫారములను 1971 మే 1 నుంచి జూలై 31 వరకు స్వీకరించబడును.

davp—511 (67)/70

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50. సా. 7.00 ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40. 8.15 మ. 1.30. సా. 6.00 రా. 9.00. 10.30.

మంగళవారం, మార్చి 30

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.15 చిత్రసీమ 7.30 ఎస్. రమణి: వేణువు 8.30 విజయవాడ వలె.

మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ.

సా. 5.30 వయోలిన్ 6.05 ప్రాంతీయ వార్తలు 7.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.30 ఎస్. రమణ: వేణువు 8.00 పరిచయ పత్రం 8.30 మీరు కోరిన పాటలు 9.15 అనంతలక్ష్మి కటగోవన్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

217.4 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత్ 6.45 దినకర్ కైకిని 7.15 విద్యార్థులకు.

మ. 2.00 తబ్లా, 2.20 తబ్లా

సా. 5.30 యువవాణి 8.30 సుగం సంగీత్ 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 లయవిన్యాసం 7.30 వాద్య బృందం 7.45 సంగీత శిక్షణ 8.30 వయోలిన్.

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 అబ్దుల్ కరీంఖాన్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 పనిపాటలు 2.01 వి. బి. కవికదుర్గ.

సా. 5.30 వయోలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 సంగీత కచ్చేరి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(415.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 సేలం జయలక్ష్మి 8.45 చిత్రగానం 9.15 వాద్య సంగీతం 9.30 వీణ 10.00 రాజలక్ష్మి సంగీతం.

మ. 11.55 మానిల సెయుదిగల్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 సంగీత పాటం 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.15 వీణ 9.15 పేక్ చిన్నమవులాసాతోబ్: వాద్య స్వరం 10.50 లలిత సంగీతం 11.00 జనగణమన.

వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్

(Regd. No. 1214) కర్నూలు.

కొన్ని అనివార్య కారణములవలన 27-3-71 తేదీన ప్రారంభించవలసిన వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్‌వారి ప్రగతి—ఫిక్సెడ్ డిపాజిట్ మరియు బెనిఫిట్ పథకము మొదటి త్రా ఏప్రిల్ మాసాంతరమునకు మార్చడ మైనదని యిందుమూలముగా సభ్యులందరికి తెలియ జేయడమైనది.

కంతుల మొత్తము యింతవరకు చెల్లించని సభ్యులు వెంటనే చెల్లించవలసినదిగా కోరడమైనది.

ఇట్లు,

వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్ పాలకవర్గము.

ఎన్నికల వ్యయం అణచివేతకు యాహ్యాఖాన్ ఉత్తర్వు

రాజీనామా చేయడానికి టి. ఎన్. సింగ్ సంసిద్ధత

దల్ మైనారిటీ స్థితిలో వున్నదని ఎస్. వి. డి. సమావేశంలో ప్రకటన : ఆదివారం వరకు గడువు

లక్నో, మార్చి 28: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ మొన్నిక్కడ జరిగిన సంయుక్త విధాయకదల్ అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ దల్ మైనారిటీ స్థితిలో ఉన్నందువల్ల తన ప్రభుత్వం రాజీనామా చేయడం ఒక్కటే తనకు మిగిలిన ఉత్తమమైన మార్గమని అన్నారు.

మంత్రులు, శాసనసభ్యులు అదే పనిగా కొత్త కాంగ్రెసులో చేరిపోతున్న దరిమిలా పాలకపక్షమైన సంయుక్త విధాయకదల్ నేడు సమావేశమైంది. తమ తమ పార్టీల నుంచి రాజీనామా చేసినవారి సమస్య మార్చి తిరిగి తమవేపు త్రిప్పుకోవడానికి కొంత వ్యవధి ఇవ్వవలసిందిగా సమావేశంలో పాల్గొన్న సభ్యులు శ్రీ సింగ్‌ను కోరారు. ఆదివారంవరకు వేచి ఉండడానికి శ్రీ సింగ్ అంగీకరించారు.

సంయుక్త విధాయకదల్ తిరిగి ఆదివారంనాడు సమావేశమై పరిస్థితిని పరిశీలిస్తుంది. మెజారిటీని తిరిగి సంపాదించుకోవడంలో వారు సఫలీకృతులయినట్లయితే శ్రీ సింగ్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. మార్చి 31న శాసనసభలో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొంటారు.

---:o:---

పాక్ సేనలకు గ్రామీణుల తీవ్ర ప్రతిఘటన

గౌహతి, మార్చి 28: చిటగాంగ్, ఢాకా, కొమిల్లా, కంటోన్మెంట్ ప్రాంతాలలోను రంగపూర్‌లోను పీఠి పోరాటాలతో పశ్చిమ పాకిస్తాన్ సేనలను తీవ్రంగా ప్రతిఘటించడం కోసం వేలాది మంది గ్రామీణులు ఆవామీ లీగ్ కార్యకర్తలతో చేతులు కలుపుతున్నారని మొన్న రాత్రి ప్రసారమైన తరువాత అక్కడకు వార్తలు అందాయి.

గ్రామీణులు ఈటెలు, బాణాలు, మొదలైన ఆయుధాలతో పోరాటం ఉధృతం చేస్తున్నట్లు ఈ వార్తల వల్ల తెలిసింది.

ఇది యిలా వుండగా వేయి మంది పాకిస్తానీ కమాండోలు గత రెండు రోజుల్లోను నైపా పీఠంగా పశ్చిమ పాకిస్తాన్ నుంచి ఢాకాకు విమానాలలో వచ్చారని మరో వార్త అందింది.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉపకార వేతనాలు

రు. కోటి కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28: 1971—72 బడ్జెట్‌లో వెనుకబడ్డ తరగతుల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లకుగాను ఒక కోటి రూపాయలను ఖర్చుపెట్టడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించినదని వెనుకబడిన వర్గాల ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికలవారికి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం మొన్నసాయంకాలం వాలుగు గంటలకు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం అయింది.

ఒరిగోలులో వార్షిక తరగతి సిబ్బందికి తదితర నాన్ గెజిటెడ్ ప్రభుత్వ ఉద్యోగులకి, 150 ఇండ్లను నిర్మించడానికి కూడా మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రతినిధి పత్రికలవారితో అన్నారు.

ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 28 లోకసభలో పీ. ఎస్. పీ. సభ్యుడు శ్రీ సమర్‌గుహ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని సీమాంతం ద్వారా పాకిస్తాన్ సైన్యాలు తూర్పు పాకిస్తాన్ రాజధాని కాకుండా మారవలసిందిగా సీమాంత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు.

శ్రీ సమర్‌గుహ షేక్ ముజిబుర్ రెహ్‌మాన్‌కు అప్తు మిత్రుడు. తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాల పట్ల ప్రధాని తమ ఆందోళనను వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గం యీ విషయంపై చర్చ జరుపగలదని ప్రధాని చెప్పారట.

---:o:---

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్ర శాసనమండలి అమ్మకంపన్ను సవరణ బిల్లు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంత కమ్యూనిస్టు వ్యవహారాలు భూములు బిల్లును శాసనసభవారు ఆమోదించిన తీరువ మొన్న ఆమోదం తెలియజేసింది.

పోలీసు కాల్పులు

ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 28 లోకసభలో పీ. ఎస్. పీ. సభ్యుడు శ్రీ సమర్‌గుహ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని సీమాంతం ద్వారా పాకిస్తాన్ సైన్యాలు తూర్పు పాకిస్తాన్ రాజధాని కాకుండా మారవలసిందిగా సీమాంత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు.

శ్రీ సమర్‌గుహ షేక్ ముజిబుర్ రెహ్‌మాన్‌కు అప్తు మిత్రుడు. తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాల పట్ల ప్రధాని తమ ఆందోళనను వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గం యీ విషయంపై చర్చ జరుపగలదని ప్రధాని చెప్పారట.

---:o:---

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్ర శాసనమండలి అమ్మకంపన్ను సవరణ బిల్లు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంత కమ్యూనిస్టు వ్యవహారాలు భూములు బిల్లును శాసనసభవారు ఆమోదించిన తీరువ మొన్న ఆమోదం తెలియజేసింది.

అజయ్‌ముఖర్జీ నాయకత్వాన ప.బెంగాల్‌లో మిశ్రమ ప్రభుత్వం

26 మంది మంత్రులతో ఏప్రిల్ 2న ప్రమాణస్వీకారం : సంస్థా కాంగ్రెస్ మద్దతు

కలకత్తా, మార్చి 28: బంగ్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వాన పశ్చిమ బెంగాల్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏప్రిల్ 2 వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తుంది.

ప్రజాస్వామ్య పక్షాల మిశ్రమ సంఘటన నాయకునిగా నేటి సాయంకాలం ఎన్నికయిన అనంతరం శ్రీ ముఖర్జీ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు.

కొత్త కాంగ్రెస్, బంగ్లా కాంగ్రెస్‌ముస్లిం లీగ్, పీ. ఎస్. పీ., (అధికార పక్షం) పీ. ఎస్. పీ. (తిరుగుబాటు వర్గంలో ఒక వర్గం) ఎస్. ఎస్. పీ. (తిరుగుబాటు వర్గం) ప్రతినిధులు 26 సాయంకాలం జరిగినమహా సమావేశంలో పాల్గొన్నారు. సీ. పీ. ఐ. ఫార్వర్డ్ బ్లాకు ప్రతినిధులు కూడా హాజరయ్యారు మిశ్రమ ప్రభుత్వానికి ఈ రెండు పార్టీలు మద్దతు ఇస్తాయి. అయితే ప్రభుత్వంలో అమి చేరవు. కొత్త కాంగ్రెస్ శాసనసభాపక్షం ఉపనాయకుడు శ్రీ అబ్దుల్‌సత్తార్‌ను మిశ్రమ సంఘటన కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.

మంత్రివర్గం పరిమాణం గురించిశాఖల కేటాయింపు గురించి, కనీస ఉమ్మడి కార్యక్రమం గురించి తుది నిర్ణయాన్ని సోమవారం నాడు జరిగే సమావేశంలో తీసుకుంటారు. కనీస కార్యక్రమాన్ని రూపొందించడానికి సీ. పీ. ఐ. నాయకుడు శ్రీ విశ్వనాథ్ ముఖర్జీ నాయకత్వాన ఒక సంఘాన్ని నేతలు ఏర్పరచారు.

ఈ మిశ్రమ మంత్రివర్గంలో అందులో 26 మంది మంత్రులు వుంటారని శ్రీ అజయ్‌ముఖర్జీ చెప్పారు. కొత్త కాంగ్రెస్ పక్షం 11 మంది కాబినెట్ మంత్రులు ముగ్గురు సహాయ మంత్రులు బంగ్లా కాంగ్రెస్, గోర్కా లీగ్, ఎస్. ఎస్. పీ., పీ. ఎస్. పీ. ల తరఫున ఒక్కొక్క మంత్రి వుంటారు. సంస్థా కాంగ్రెస్ ఐదుగురుండి మంత్రివర్గాన్ని ఒప్పుకుంటుంది. సీ. పీ. ఐ. ఫార్వర్డ్ బ్లాకుల

రాజస్థాన్ గ్రామంలో హరిజనులపై దౌష్ట్యం: పార్లమెంట్‌లో విమర్శ

కేంద్రం దర్యాప్తునకు పంత్ వైముఖ్యం: సి.బి.ఐ. విచారణ వీలు పడదని మిర్దా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 28 : మార్చి 9, 12 తేదీలలో రాజస్థాన్‌కు చెందిన చోటీ ఖాటీ గ్రామంలో హరిజనులు, గిరిజనులపై జరిగిన అత్యాచారాలు నేడు పార్లమెంట్ ఉభయ సభల్లోనూ సభ్యుల్లో తీవ్ర ఖండనకు గురైనాయి. జనసంఘం, స్వతంత్రపార్టీల సభ్యులు ప్రశ్నోత్తరాల సమయంలో తీర్మానాల ద్వారా ఈ విషయం మొన్న చర్చకు వచ్చింది.

లోక్‌సభలో దేశీయ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ ఈ సంఘటనలు ఖండింపతగ్గవి, గర్హనీయమైనవి అని అంగీకరిస్తూ ఇటీవల జరిగిన ఎన్నికలప్పుడు స్వతంత్రపార్టీకి వోటు చేసినందుకు ప్రతీకారంగా హరిజనులపై ఈ అత్యాచారాలు జరిగినవని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణను మాత్రం వ్యతిరేకించారు. గ్రామంలో అంతర్గత కలహాలు వల్ల ఈ సంఘటనలు జరిగాయన్న అభిప్రాయంకూడా ఒకటి కలదని, ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యాన ఈ సంఘటనలపై వ్యాయ విచారణ జరిపించాలని కోరగా అందుకు శ్రీ పంత్ అంగీకరించలేదు.

ఈ సంఘటనలన్నింటి విషయంలో రాజస్థాన్ ప్రభుత్వం కేంద్రం సహాయం కోరితే, కేంద్రం సహాయం అందజేస్తుందని, శ్రీ పంత్ తెలిపారు.

ఎన్నికలకు ముందుగాని, తర్వాతగాని వోటర్లను కొత్త కాంగ్రెసు బెదరించడం జరుగలేదని, ఆయన అన్నారు.

జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి, మంత్రి ప్రకటనను విమర్శిస్తూ ఈ ప్రకటన వాస్తవాలను వెల్లడించకపోగా వాటిని దాచిపెడిందని అన్నారు. గృహాల విధ్వంసం గురించి కాని, ఒక వృద్ధుని మృతిని గురించికాని మంత్రి తమ ప్రకటనలో ప్రస్తావించలేదని, ముఖ్యమంత్రిఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు అక్కడ గల భీతావహ పరిస్థితిని గురించి పత్రికలలో వచ్చిన వార్తలను గాని, అత్యాచార సంఘటనల సందర్భంగా ఒకగర్భిణీస్త్రీతోసహా పెక్కుమంది మహిళలు దెబ్బలకు గురికావటం గురించి గాని కూడా మంత్రి ప్రస్తావించలేదని, శ్రీ వాజపాయ్ విమర్శించారు.

గ్రామప్రజల ప్రతీకార బుద్ధితో ఈ అత్యాచారాలు జరిపించారని, ఆరోపిస్తూ, ఆయనను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని, శ్రీ వాజపాయ్ ప్రశ్నించారు. అయితే లోకసభ ఎన్నికలు దేశంలో కొనివచ్చినట్లు చెప్పబడుతున్న ప్రజాస్వామిక విప్లవానికి ఇది సాక్ష్యమా అని ఆయన అడిగారు.

శ్రీ పంత్ రాజస్థాన్ ప్రభుత్వం నుంచి నివేదికలో, గృహాల విధ్వంసం, మృతులకు సంబంధించి గల మరికొన్ని వివరాలు వెల్లడిస్తూ దర్యాప్తు ఏ విధంగా జరగాలో రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించుకొనవలసి ఉన్నదని చెప్పారు.

రాజ్యసభలో

రాజస్థాన్‌లోని నాగౌర్‌జిల్లాకు చెందిన చోటీఖాటీ గ్రామంలోనూ నెలారంభంలో హరిజనులు, గిరిజనులపై పాశవిక చర్యలు జరుగడంపట్ల నేడు రాజ్యసభలో అన్ని పక్షాల సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

ఈ సంఘటనలను గురించి సి. బి. ఐ. దర్యాప్తు జరపాలని స్వతంత్ర, జనసంఘం సభ్యులు తీవ్రంగా కొందరు కొత్తకాంగ్రెసు సభ్యులు కూడాఆ కోరికను బలపర్చారు.

దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ రామనివాస్‌మిర్దా జవాబిస్తూ, చట్టరీత్యా, రాజ్యాంగ రీత్యా ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం సి. బి. ఐ. అలాంటి సంఘటనను గురించి దర్యాప్తు జరుపడానికి అవకాశం లేదని తెలిపారు. దాడి, దోంగతనం, అక్రమ నిర్బంధాలను సంబంధించి భారత శిక్షాస్మృతిలోగల వివిధసెక్షన్‌ల క్రింద స్థానిక పోలీసులు నమోదు చేసుకున్న మూడు కేసుల విషయంలో దర్యాప్తు జరపడానికి సి. ఐ. డి. సీనియర్ అధికారిని రాష్ట్ర ప్రభుత్వం నియోగించిందని ఆయన చెప్పడంతోపాటు,

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. కె. మెహతా, జనసంఘం సభ్యుడు శ్రీ జి.పి. మాథుర్ ఈ పాశవిక సంఘటనలను గురించి ఒక పొడవైన తీర్మానం ప్రతిపాదించారు. అధికార పక్షానికి చెందిన ఒక వ్యక్తి ఈ అత్యాచారం చెడుకన్నదు మాట నిజంకాదా అని, అడిగేదేమో ఎందుకు జరుగలేదనీ వారు ప్రశ్నించారు. ఆరోపణలకు గురి అయిన దిర్దారా పంచాయితీ ప్రధానీ మాత్రం 23మంది రాజస్థాన్ ముఖ్యమంత్రి హరిదేవ్ జోషీ జాటూ గ్రామానికి వెళ్ళి సమస్యను ఆయన వెంట పర్యటించని మాట నిజమేనా అని కూడా వారు అడిగారు.

అలాగైతే మీరు జరుగలేదని శ్రీ మిర్దా ప్రకటించారు. తర్వాత, ఫలితం అందేదాకా ఆగి సభ్యులు నిర్ణయాలకు రావాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రివెంట రాష్ట్ర మంత్రులు, జన సంఘం, స్వతంత్ర, మిత వాదమధ్యేమార్గపు పార్టీ నాయకులు వెళ్లారని ఆయన తెలిపారు.

ఈ సంఘటనలపై 45 నిముషాలపాటు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు దేశంలోని వివిధ ప్రాంతాలలో సమాజంలోని బలహీనవర్గాలపై అత్యాచారాలు పదేపదే జరగడం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు.

శ్రీ ఎస్. జి. గోరే (పి. ఎస్. పి.) మాట్లాడుతూ, అన్ని సందర్భాలలో శాంతి భద్రతల రక్షణ రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారంగా పరిగణించేబదులు, హరిజనులు, గిరిజనులు, యితర వెనుకబడిన వర్గాలపై అత్యాచారాలు జరిగినప్పుడు కేంద్రం జోక్యం చేసుకోవడానికి వీలుగా ఒక శాసనం చేయాలని సూచించారు.

శ్రీ మిర్దా జవాబిస్తూ, ప్రభుత్వం ఈ సూచనను పరిశీలించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయగలదని హామీ యిచ్చారు. ఈ సూచన అమలు జరిపాలంటే రాజ్యాంగాన్ని సవరించడం కూడా అవసరం కావచ్చునని ఆయన అన్నారు. రాజస్థాన్ సంఘటనలపై దర్యాప్తునకు కేంద్ర ప్రభుత్వం తన దర్యాప్తు బృందాన్ని ఎందుకు పంపరాదని శ్రీ అక్బర్‌అలీఖాన్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, కేంద్రానికి అధికారాలిచ్చే శాసనం వుంటే సి. బి. ఐ. దర్యాప్తుల నిర్వహణకు సదుపాయం కలుగుతుందని మంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ మెహతా మాట్లాడుతూ, ఈ అత్యాచార సంఘటనలలో చంపబడినట్లు, తెల్పబడిన బిడ్డ బ్రతికేవున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం అందిందని తెల్పారు.

రాష్ట్ర పోలీసులు యీ సమస్యను చేపట్టడం వల్ల శ్రీ మెహతా, శ్రీ మాథుర్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ సంఘటనకు కారణభూతుడైన వ్యక్తిలో రాజస్థాన్ ముఖ్యమంత్రి విందారగించిన మాటనిజం కాదా అని శ్రీ మాథుర్ ప్రశ్నించారు. పోలీసులు కెసు నమోదు చేసుకోవడానికి 10 రోజులెందుకు పట్టిందని కూడా వారు అడిగారు.

శ్రీ మిర్దా జవాబిస్తూ మార్చి 21న ముందు ఈ సంఘటనలను గురించి పోలీసులకు ఫిర్యాదు రాలేదని, అని శిక్షార్హమైన నేరాలు గనుక మార్చి 21 న పోలీసులు కేసులు నమోదు చేసుకున్నారని తెలియచేశారు.

రాజస్థాన్ కొత్తకాంగ్రెసుకు చెందిన శ్రీ నాథూరామ్ మిర్దా వ్యక్తుల సమయంలో కవ్వింపు ధోరణితో చేసిన ప్రసంగం ఈ సంఘటనలకు కారణం కాదా అని స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ దయాభాయ్‌పటేల్ ప్రశ్నించారు. ఈ ప్రసంగాన్ని తాము ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చామని, ఈ సందర్భంగా తాము రాష్ట్రపతిని కలుసుకోవడం కూడా జరిగిందని, ఆయన చెప్పారు. శ్రీ ఎస్, శ్రీ పిల్లలను నిర్దాక్షిణ్యంగా కొట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

కొత్త పన్నులులేకుండా మహారాష్ట్ర బడ్జెట్

రెవెన్యూ కాతాలో రు. 86 లక్షల లోటు

బొంబాయి, మార్చి 28: 1971—72 సంవత్సరపు మహారాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలలో రెవెన్యూ కాతాలో రు.86 లక్షల లోటు ఉంది. ఈ పద్దులను మొన్న శాసన సభలో ప్రతిపాదించారు.

కొత్త పన్నులు ఏమీ విధించడంలేదని ఆర్థికమంత్రి శ్రీ వాన్ కేడే చెప్పారు.

71—72 లో ఆదాయం రు. 495.18 కోట్లు కాగా, ఖర్చు రు. 496.04 కోట్లు అని అంచనా.

పెట్టుబడి పద్దులో మొత్తంమీద రు. 34.32 కోట్లు ఉంది. ఈ మొత్తాన్ని ప్రజా బుణాలు, గన్న మొత్తాల పొదుపు, ఇతర పద్దుల ద్వారా ఈ లోటును భర్తీ చేస్తారు.

పెట్టుబడికాతాలో వచ్చే ఏడు ఆదాయం రు 185.76 కోట్లు ఖర్చు రు. 220.08 కోట్లు అని అంచనా—దీనిలో 71—72 రాష్ట్ర వార్షిక ప్రణాళిక మొత్తం రు.201.33 కోట్లు కూడా చేరి ఉంది. మొత్తంమీద బడ్జెట్‌లో రు. 31.18 కోట్లు లోటు ఉంటుంది.

వర్తమాన సంవత్సరం సవరించబడిన అంచనాల ప్రకారం మొత్తంమీద లోటు రు. 24.24 కోట్లకు పెరిగింది. మొదటో ౨. 20.17 కోట్లు లోటు అంచనా శారు.

—:o:—

12కోట్ల లోటుతో తమిళనాడు బడ్జెటు

శాసనసభలో ప్రతిపాదన

మద్రాసు, మార్చి 28: తమిళనాడు సాసనసభలో మొన్న ప్రతిపాదింపబడినతాత్కాలిక బడ్జెటులో కొత్త పన్నులు ఏవీ ప్రతిపాదింపబడలేదు. రాష్ట్ర ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న శ్రీ కరుణానిధి యీ బడ్జెటును ప్రతిపాదించారు.

1971—72 సంవత్సరానికి మొత్తం ఆదాయం 446.44 కోట్లుగాను, ఖర్చు 458.69 కోట్లుగాను బడ్జెటులో అంచనా వేశారు. 12.25 కోట్లు లోటు వుంటుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 1970—71 లో 23 కోట్లు లోటు వుంటుందని, 1971—72 లోని లోటుతో కలిపితే మొత్తం 35 కోట్లు రూపాయలు కాగలదని శ్రీ కరుణానిధి అన్నారు.

జూన్ నెలలో పూర్తి బడ్జెటు ప్రతిపాదింపబడినప్పుడు కొత్త పన్నులు విధింపబడగలవని ఆయన సూచించారు.

ఆర్థికమంత్రి శ్రీ వాన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రతిపాదించడానికి వెళ్లుతున్నప్పటి చిత్రం

మార్క్సిస్టులు అధికారంలోకి రాకుండా కుట్ర

లోకసభలో ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 28 : మార్చి 31వ తేదీతో ముగియనున్న ఆర్థిక సంవత్సరానికై ప్రతిపాదింపబడిన అనుబంధ పద్దులపై మొన్న లోకసభలో జరిగిన చర్చలో పశ్చిమ బెంగాలులో మార్క్సిస్టుపార్టీని అధికారంలోకి రాకుండా కుట్ర జరుగుతున్నదని పార్టీకి సభ్యులు విమర్శించారు.

శ్రీ విరేంద్రదేవ్‌బర్మా (మార్క్సిస్టు) ప్రసంగిస్తూ తమ పార్టీకి పౌజరిటీ వచ్చి వచ్చటికి బంగాలు ప్రజలు అభ్యర్థించిన బంగ్లా కాంగ్రెసు వాయిదాలతో ప్రభుత్వం ఏర్పాటుకు కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ప్రజల తీర్పును తిరస్కరిస్తే, ప్రజలు తిరిగి తిరుగుబడతారని, నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పాటుచేయగలనని ఆయన హెచ్చరించారు.

చర్చకు కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్ల సమాధానం చెబుతూ ఎన్నికల మార్క్సిస్టు పార్టీ అతి పెద్ద పార్టీగా గెలుపొందిందే కాని మెజారిటీ సంపాదించలేదని అన్నారు. సీట్లను గెలవటానికి ఆ పార్టీ అనేక అక్రమాలను జరిపించినదని కూడా ఆయన ఆరోపించారు.

- - -:o:- - -

రైల్వేల పరిస్థితి మెరుగుదలకు సంఘం చర్యలు

మాజీ రైల్వేమంత్రి సంతృప్తి

న్యూఢిల్లీ, మార్చి 28 : రైల్వేల ఆదాయాన్ని సాధ్యమైనంత ఎక్కువగా పెంచి, ఖర్చును తగ్గించడానికి తాము ప్రారంభించిన వివిధ చర్యల కారణంగా 25 కోట్ల రూపాయల మేరకు మెరుగుదల సంభవించిందని, రైల్వేశాఖ మాజీమంత్రి శ్రీ జి. ఎస్. పంథా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

రైల్వే మంత్రిగా తాము పనిచేసిన కాలం తమకు సంతృప్తికరమైన అనుభవాన్నిచ్చిందని, కొంత సాధించామన్న భావం కలిగిందని ఆయన అన్నారు.

ఆదాయాన్ని పెంచ, ఖర్చులు తగ్గించడానికి ప్రారంభించిన వివిధ చర్యల ఫలితం సంవత్సరం సుధ్యకాలంనుంచి జరిగిన కాలంలో 25 కోట్ల రూపాయల మేరకు మెరుగుదల సంభవించిందని, ప్రస్తుత రైల్వే మంత్రి తమ బడ్జెట్‌లో పేర్కొనడం తమకు సంతోషం కలిగించిందని, ఆయన చెప్పారు.

—:o:—

పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి

పంజాబ్ ప్రభుత్వానికి అకాలీదల్ ఆదేశం

చండీఘర్, మార్చి 28 : పంజాబ్‌లో పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించుటకు చర్యలు తీసుకోవాలని పంజాబు ప్రభుత్వానికి అకాలీదల్ ఆదేశించిందని అకాలీదల్ సభా కార్యదర్శి డాక్టర్ జగజిత్ సింగ్ ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి రు. 3 లక్షలుగా నిర్ణయించాలని పార్టీ సిఫార్సు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక వ్యక్తికి రు. 3 లక్షలు విలువ చేసే, ఇల్లు, కొట్టుకు మించి స్వంతంగా ఇంకా ఎక్కువ ఆస్తి వుండకూడదని ఆయన అన్నారు.

చిల్లర నాణెముల కొరత: లోక్‌సభలో ఆందోళన

త్వరలో తగినన్ని నాణెముల విడుదలకు చర్యలు: మంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 26 : ఈంలో చిల్లర నాణెముల కొరత కొన్ని మాసాలలోనే తీరగలదని నిన్న లోకసభలో కేంద్ర రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్ల ప్రకటించారు. చేరు చిన్న నాణెములు కొరతపై ఒక సావధాన తీర్మానంపై మంత్రి ప్రకటన చేసిన దరిమిలా సభలో ఉత్పన్నమైన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ శ్రీ శుక్ల, ప్రస్తుతం బొంబాయి, కలకత్తాలలోని టంకశాలలురోజు రెండేసి షిఫ్టులు పనిచేస్తున్నాయి. అంతేగాక నాణెం విలువనకన్నా అందులో వుండే లోహం విలువ యెక్కువ అయినట్లయితే వాటిని దాచటం, నల్లబజారులో అమ్మటం జరుగుతుంది. కనుక దానిని మార్చటం కూడా జరుగుతున్నది అని కూడా మంత్రి వివరించారు. ఈ పర్యవసానంగా కొన్ని మాసాలలోనే చిల్లర కొరతను తగ్గించవచ్చునని ఆయన ఆశించారు.

సావధాన తీర్మానం తీసుకుని వచ్చిన శ్రీ ఎస్. ఎం. కృష్ణ ఈ చిన్న నాణెముల కొరత ప్రస్తుతం వున్న ద్రవ్యోల్బణానికి సుదీర్ఘ తోడ్పాటు అన్నారు. అనేక నగరాలలో ఈ చిల్లర లేక ఛేంజ్ అనే చాలా అస్థవ్యస్తలు పడుతున్నారు. బొంబాయిలో రేస్‌కోర్సులోనూ సరిగ్గా చాలినంత చిల్లర తీస్తేనగాని సరకులు లభ్యం కావటంలేదు. ఢిల్లీలో బస్సులలో చిల్లర లేక రావలసిన చిల్లరను ప్రధాన కార్యాలయానికి పోయి తెచ్చుకోవలసి వస్తున్నదని అని శ్రీ కృష్ణ అన్నారు. అంతేకాదు రిజర్వ్ బ్యాంకు ఇటీవల 20 కోట్ల రూపాయల విలువ మేరకు చిన్న నాణెములను చెలామణి నుంచి వెనక్కి తీసుకున్నదా ? అని ఆయన తెలుసుకొనగోరారు. మన టంకశాలలు విదేశీ నాణెములను తయారు చేయటానికి వారిదగ్గరనుంచి వ్యాపారాన్ని అంగీకరించారా ? అని కూడా శ్రీ కృష్ణ అడిగారు.

ఈ చిన్న నాణెములలో నికిల్, రాగి ఎక్కువ మొత్తాలలో వున్నందున కొందరు వీటిని దాచటం బ్లాకు మార్కెట్ చేయటం చేస్తున్నారని కూడా సభ్యుడు అన్నారు.

మంత్రి సభ్యుడు చెప్పిన విషయాలతో చాలా వరకు ఏకీభవించారు. రిజర్వు బ్యాంకు టంకశాలలను చిల్లర నాణెములు తయారు చేయటానికి యిచ్చిన ఆర్డర్‌లతో బాగా కోత విధించినందువల్ల, విదేశాలనుంచి తమ నాణెములు తయారు చేయమన్న ఆర్డర్లు రావటం జరిగింది అని కూడా మంత్రి ఒప్పుకున్నారు. అయితే రిజర్వు బ్యాంకు అదనపు గంటలు పనిచేసి చిల్లర నాణెములను ఎక్కువ చేస్తున్నది అని పైదరాబాదు, అలీపూర్‌లోని టంకశాలలు కూడా అదనపు గంటలు పని చేస్తున్నాయి అని మంత్రి వివరించారు.

ఇటీవల కొంతకాలం క్రితందాకా నాణెముల నిలువనన్న యెక్కువ లోహం అందులో వుండేది కాని ఇప్పుడు నికిల్, రాగులకు బదులు అల్యూమినియం మెగ్నీషియంలను వాడటం జరుగుతున్నది అని శ్రీ శుక్ల చెప్పారు. అయితే నాణెములను దాచిపెట్టేవారిని ప్రాసిక్యూట్ చేయగల చట్టం కూడా ఏదీ లేదని మంత్రి పేర్కొన్నారు.

ఏదిఏమైనా త్వరలోనే యీ నాణెముల కొరత నివారింపబడగలదని మంత్రి హామీ యిచ్చారు.

'బంగ్లాదేశ్‌ను గుర్తించి సహాయం చేయాలి'

గత పేజీ తరువాయి

కాండ దృష్ట్యా, జాతివర్ణ వ్యతిరేక ఒప్పందం క్రింద తక్షణం చర్యలు తీసుకోవాలని శ్రీ మీనన్ సూచించారు.

భారతదేశం అంతర్జాతీయ శాసనాలను ఉల్లంఘించాలని తాము సూచించడం లేదనీ, అలాగే తూర్పు పాకిస్తాన్ నిస్సహాయం, ఎన్నికల ఫలితాలవల్ల ఏర్పడ్డతను సమర్థించకుపోవడం కుప్పదన్న విషయం గుర్తుంచుకోవాలనీ కూడా ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలకు భారత రెడ్‌క్రాస్‌వంటి సంస్థల సహాయం అభించజేసే వాగ్దానాన్ని ప్రధాన మంత్రి కమిగోలర్పన్ ఆశాభావాన్ని శ్రీ కృష్ణమీనన్ వ్యక్తం చేశారు.

గుర్తింపుకై అభ్యర్థన వస్తే మనం కంగారు పడవలసనరంలేదు అ ప్రభుత్వాన్ని గుర్తించడానికి మనం నిర్ణయించుకోగానే, ఉత్తర వియత్నాం విషయంలో చేసిన పొరపాటు చేయరాదు అని ఆయన వివరించారు.

శ్రీ సమర్ గుహ (పి. ఎస్. పి.) ప్రసంగిస్తూ, బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా శ్రీ రహ్మాన్ చేసిన ప్రకటన భారత ఉపఖండం విభజన అనంతరం సంభవించిన సంఘటనలన్నిటికంటే గొప్పదని అన్నారు. బెంగాల్ విభజన నూరాలంగా కలిగిన దుస్థితిని తొలగించడానికి ఇది ఒక అవకాశం ఇచ్చిందన్నారు.

శ్రీ రహ్మాన్ తాము మహా నాయకుడవని నిరూపించుకున్నారు. తూర్పు బెంగాల్ భూభాగం పూర్తి పరిపాలనా వ్యవస్థ అవామీలీగ్ ఆధీనంలో ఉన్నాయి. ప్రజలందరూ శ్రీ రహ్మాన్‌కు విధేయులుగా ఉన్నారు. తూర్పు బెంగాల్‌ను సర్వ స్వతంత్రమైన రాజ్యంగా ప్రకటించడానికి అవసరమైన పరిస్థితులన్నీ ఏర్పడ్డాయి. అందువల్ల అంతర్జాతీయ నిబంధనలనుసరించి బంగ్లాదేశ్‌ను స్వతంత్ర రాజ్యాంగ గుర్తించే హక్కు భారత దేశానికి ఉన్నది అని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఎ. కె. సేన్ (కొత్త కాంగ్రెసు) మాట్లాడుతూ, కేవలం సానుభూతి చూపడంతో సరిపెట్టకోక చర్య తీసుకోవలసిన సమయం వచ్చిందన్నారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలను పూర్తి కోతకోయడానికి సైనికులను తీసుకు వెళ్లే నౌకలను నిరోధించేందుకు అవసరమైతే రేవులను దిగ్బంధం చేయాలని ఆయన సూచించారు.

శ్రీ కె. మనోహరన్ (డి. ఎం. కె.) మాట్లాడుతూ, తూర్పు పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొడుతున్నట్లు ప్రభుత్వం ఇటీవలే ఆరోపణ వచ్చింది కాబట్టి రహస్య చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై జనాభిప్రాయాన్ని సమీకరించేందుకు, సమితిలో ప్రస్తావించేందుకు కూడా కృషి చేయాలన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో వేలాది స్త్రీలు, పురుషులు పిల్లలు హత్యగావించబడుతున్నందున ఆ సంఘటనలను పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలుగా పరిగణించే వీలులేదని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (సంస్థా కాంగ్రెసు) మాట్లాడుతూ, విదేశీ వ్యవహారాల మంత్రి ప్రకటన నిర్దిష్టంగా ఉన్నదనీ, అలాగే పరిస్థితి వాస్తవానికి ఏలా ఉన్నదో ప్రభుత్వం అవగాహన చేసుకుని ఉంటే, ఆ ప్రకటనలో చోటుజరిగిన సంయమనాన్ని తాము హర్షించగలమనీ అన్నారు. తూర్పు పాకిస్తాన్‌లో మానవ క్షేమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడం జరుగుతున్నదని తెలార్చారు. భారత దేశం తన తూర్పు సరిహద్దుపైనేగాని, పశ్చిమ సరిహద్దుపైన కూడా నిమగ్నం ఉండాలని హెచ్చరిక చేశారు. తూర్పు పాకిస్తాన్‌లో విస్ఫోటనాన్ని అణచివేయడానికి, మణిపూర్, బాగ్దాద్ కూటమిలలోని తన భాగస్వాములు సహాయాన్ని పాకిస్తాన్ అర్థించే అవకాశం కలదన్నారు.

రాజ్యసభలో ప్రస్తావన

బంగ్లాదేశ్‌ను భారత్ ప్రభుత్వం గుర్తించాలనీ, తూర్పు పాకిస్తాన్‌లో ప్రజాస్వామిక ఉద్యమాన్ని పాకిస్తాన్ అణచివేస్తూండటాన్ని అంతర్జాతీయ వేదికలలో ప్రస్తావించాలనీ నిన్న రాజ్యసభలో సభ్యులు సూచించారు.

తూర్పు పాకిస్తాన్‌లో పరిణామాలను గూర్చి విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఒక ప్రకటన చేసిన దరిమిలా జరిగిన చర్చ సందర్భంగా శ్రీ బీరేన్‌రాయ్ (కొత్త కాంగ్రెసు) మాట్లాడుతూ, బంగ్లాదేశ్ ప్రజలకు భారత దేశం తోడ్పడాలనీ, బంగ్లాదేశ్‌కు గుర్తింపు అభించజేయాలనీ అందించగ ఇతర దేశాలను కోరాలనీ అన్నారు.

విదేశీ వ్యవహారాల మంత్రి చేసిన ప్రకటన పట్ల, శ్రీ రామ్, ఆయన తరువాత ప్రసంగించిన సభ్యులు అసంతృప్తివ్యక్తంచేశారు. ఆ ప్రకటన పరిస్థితిని తగ్గట్టుగాలేదని వారు చెప్పారు.

శ్రీ సి. ఎన్. గురుపాదస్వామి (సంస్థా కాంగ్రెసు నాయకుడు) ప్రసంగిస్తూ, తూర్పు పాకిస్తాన్‌లో అగ్నివర్షం ప్రజ్వలంపుతూంటే భారతదేశం నిష్క్రియుండ కూడదన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ప్రకటించుకున్న స్వాతంత్ర్యం పట్ల భారతదేశం తన వైఖరిని స్పష్టంగా నిర్వచించాలనీ, ఇతర కామన్వెల్త్ రాజ్యాలతో ఈ విషయమై చర్చలు జరిపి, సమితి మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయాలనీ కూడా ఆయన తెల్పారు.

శ్రీ పీతాంబరదాస్ (జనసంఘం) మాట్లాడుతూ తూర్పు పాకిస్తాన్ ప్రజలు భారత ప్రజల రక్త సంబంధం కల సోదరులనీ వైనిక నియంత్రత్వాన్ని అంతమొందించుకుని ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మాణం చేసుకోవాలని భావిస్తున్నట్లయితే వారిని ప్రోత్సహించాలనీ అన్నారు.

లోక్‌సభ ఉప సభాపతిగా జి. జి. స్వెల్

న్యూఢిల్లీ, మార్చి 28 : లోకసభ ఉపసభాపతిగా శ్రీ జి. జి. స్వేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ జి.జి. స్వెల్‌ను ప్రతిపాదించిన వారిలో మొట్టమొదట మార్క్సిస్టు ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ ఉన్నారు. శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రతిపాదించిన శ్రీ స్వెల్ పేరును కొత్త కాంగ్రెసుపార్టీ సభ్యులు శ్రీ రామకృష్ణ సిద్ధా బలపరిచారు.

ప్రతిపక్షం ప్రతిపాదించటం అధికార పక్షం దానిని బలపరచడం అరుదైన కలయిక ద్వారా తాము ఎన్నికైనందులకు శ్రీ జి. జి. స్వేల్ తమ కృతజ్ఞతను ప్రకటించారు.

అంతకుపూర్వం సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ శ్రీ స్వేల్ ఎన్నికను హర్షిస్తూ నేడు పార్లమెంటు అట్టి ఇతర సంస్థల పరీక్ష సమయం అన్నారు.

పార్లమెంటు ఇంకా అట్టి సంస్థలు ప్రజల అభిమతానికి అనుగుణంగా పనిచేసే విధంగా చూడవలసిన బాధ్యత సభాధ్యక్ష బాధ్యతలను స్వీకరించేవారిపై ఉన్నది అని ఆయన అన్నారు. పార్లమెంటు నిర్వహణలో ముమ్మందు రావున్న చిక్కులు, నియమాలను సంప్రదాయాలను పాటించకపోతే అట్టివి అయితే పరిష్కరించడం కష్టం అని ఆయన సూచించారు.

ప్రధానమంత్రి మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ స్వేల్ తిరిగి ఎన్నికైనందులకు, ఇటీవల అనర్హతనుంచి కొలుకున్నందులకు ఆయనను అభినందించారు.

శ్రీ స్వేల్ నామినేషన్‌ను ప్రతిపాదించిన వారిలో శ్రీయుతులు ఇంద్రజిత్‌గుప్తా, వి. కల్యాణసుందరం, వి. టి. రాజీవేయా, జగన్నాథరావుజోషి, కె. మనోహరన్ మొదలైనవారున్నారు.

—:o:—

పాక్ విమానాల ప్రయాణంపై నిషేధం

తొలగించే అవకాశం లేదు

న్యూఢిల్లీ, మార్చి 28: భారత ఆకాశమార్గాన పాకిస్తాన్ విమానాల ప్రయాణంపై విధించిన నిషేధం తక్షణ సమయంలో వెంటనే తొలగించే అవకాశం లేదు. ఇదివరకే అధికార వర్గాల వలన, తెలుస్తున్నది.

ఇదిఏమైనా భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుటానికి పాకిస్తాన్ ప్రభుత్వం సిద్ధంగా వున్నదా పాకిస్తాన్ రేడియో మొన్న ప్రసారం చేసింది.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి మద్దతు

ఐక్యరాజ్యసమితి, ఆఫ్రో—ఆసియన్ దేశాలకు 'బంగ్లాదేశ్ రిపబ్లిక్' విజ్ఞప్తి

గౌహతి, మార్చి 28 : పశ్చిమ పాకిస్తాన్ ఏలుబడి నుంచి విముక్తి పొందడానికి తాము జరుపుతున్న పోరాటాన్ని బలపరచవలసిందిగా ఐక్యరాజ్యసమితికి, ఆఫ్రో—ఆసియన్ దేశాలకు 'స్వతంత్రబంగ్లాదేశ్ రిపబ్లిక్' విజ్ఞప్తి చేసింది.

ఈ విషయాన్ని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

ఆఫ్రో—ఆసియన్ దేశాలు వలస పాలన నుంచి విముక్తికై జరుపుతున్న ప్రపంచం పైన సారాంశంలో బంగ్లాదేశ్ ప్రజలు సాగిస్తున్న పోరాటం ఒక భాగమని ఈ రేడియో తెలిపింది.

అవామీలీగ్ నాయకత్వాన గల విముక్తి సైన్యానికి తోడ్పడుతున్న తూర్పు పాకిస్థాన్ దళాలు పశ్చిమ పాక్ దళాలకు చెందిన ఒక రెజిమెంట్‌ను చక్రబంధంలో బంధించి నట్టు. మొత్తం రెజిమెంటు నాశనం కావాలి తున్నదని ఈ రేడియో తెలియజేసింది.

లండన్‌లో పాక్ హైకమిషన్‌వద్ద ప్రదర్శన

నిన్న లండన్‌లోని పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం వద్ద 300 మంది పాకిస్తానీయులు ప్రదర్శన జరిపి, కార్యాలయ ముపై రాళ్లు, కర్రలు విసిరారు. తూర్పు పాకిస్తానులో సైనిక దళాల దోపిడీకి వ్యతిరేకంగా ఈ ప్రదర్శన జరిగింది. ఎనిమిది మంది తూర్పు పాకిస్తానీ విద్యార్థులను పోలీ

మిగత 2 వ పేజీలో

సెంట్రల్ ఎక్సైజ్ చట్టం నుంచి ఉప్పు మినహాయింపు

త్వరలో జరిగే సూచన

న్యూఢిల్లీ, మార్చి 28 : స్వతంత్రం వచ్చినప్పటినుంచీ నుంకం విధింపునుండి మినహాయించబడుతున్న ఉప్పు, త్వరలో కేంద్ర షెడ్యూలులోనుంచి తొలగించబడే సూచన కనిపిస్తున్నది.

1947 లో తాత్కాలిక ప్రభుత్వపు బడ్జెట్ సమర్పణ జరిగినది లగాయితు, ఇంతవరకు ఉప్పుపై సుంకంలేదు. అయితే ప్రతి యేటా ఎక్సైజ్ లెవీనుంచి దాని మినహాయింపు సైన్సెస్ బిల్లులో ఉదహరించ వలసి ఉంటున్నది.

మహాత్మాగాంధి ఉప్పు సత్యాగ్రహం వలన ఉప్పు విషయం చరిత్ర ప్రసిద్ధం అయింది. స్వతంత్రం రాక ముందు సెంట్రల్ ఎక్సైజు సంస్థలో ఉప్పుశాఖ(సాల్ట్ డిపార్ట్‌మెంట్) ఒక భాగంగా ఉండేది.

సెంట్రల్ ఎక్సైజు చట్టంలో ఉప్పు గురించికూడా పేర్కొనబడటం ఇంతవరకు కొనసాగించడటం, ఈ వినియోగ వస్తువు ఉత్పత్తి, సప్లయి క్రమబద్ధీకరణ చేయటానికి సాధనగా అయింది.

ఇందు నిమిత్తం, పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఇందుకోసం ఒక చట్టం చేస్తున్నది. ఈ చట్టం చేయటం జరిగాక సెంట్రల్ ఎక్సైజు చట్టానికి ఉప్పు గురించి ఇక ఏమీ సంబంధం ఉండదు.

రాష్ట్రపతి పట్ల ఎస్. ఎస్. పి. సభ్యుని అనుచిత ప్రవర్తన

లోక్‌సభలో తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 28: పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించబోవుచున్న రాష్ట్రపతి వచ్చిన సందర్భంలో రాష్ట్రపతి పట్ల అగౌరవం ప్రదర్శించిన ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రామదేవ్‌సింగ్ ప్రవర్తనపట్ల తీవ్రమైన అసమ్మతి తెలిపి ఒక తీర్మానానికి నిన్న లోక్‌సభలో సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ అనుమతి నిచ్చారు.

శ్రీ రామదేవ్‌సింగ్ ప్రవర్తన అవాంఛనీయంగాను, హుందాతనానికి, తాహాతుకు తగని విధంగాను వున్నదని ఆ తీర్మానంలో పేర్కొనబడింది. ఉభయ సభల సంయుక్త సమావేశం మార్చి 23 న జరిగింది.

శ్రీ రామదేవ్‌సింగ్, ఆయన పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ్, రాజ్యసభ సభ్యుడు అల్గూరి చేసి, రాష్ట్రపతి హిందీలోనో లేక మాతృభాషలోనో మాట్లాడాలని గిట్టక్కా కేకలు వేస్తూ ఆ తరువాత ఉభయ సభల సంయుక్త సమావేశం నుంచి బయటకు వెళ్ళి పోయారు.

లోక్‌సభలో సైన్యపు పేర్కొన్న తీర్మానం శ్రీ ఇంద్రజిత్ మల్ పెహ్రాత్రా, శ్రీ పూర్ రంజన్‌సింగ్ కొత్త కాంగ్రెస్ శ్రీ కె. మనోహరన్ పేరిట ప్రవేశపెట్టబడింది.

అందులో యీ విధంగా పేర్కొన్నారు: ఉభయ సభల సంయుక్త సమావేశం జరిగే గంభీరమైన సన్నివేశంలో శ్రీ రామదేవ్‌సింగ్ రాష్ట్రపతి పట్ల అగౌరవం ప్రదర్శించి, అవాంఛనీయంగాను, హుందాతనానికి, తాహాతుకు తగని విధంగాను ప్రవర్తించారు. దీన్ని సభవారు తీవ్రంగా గర్హిస్తున్నారు.

ప్రజాసమితి అధ్యక్షుడుగా చెన్నారెడ్డి ఎన్నిక

హైదరాబాద్, మార్చి 28 : తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడిగా డా. చెన్నారెడ్డి తిరిగి ఎన్నికైనారు.

ప్రజాసమితి అధ్యక్ష పదవికి నామినేషన్లకు 25 తో గడువు ముగిసింది. డాక్టర్ చెన్నారెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు మొదటిబ్యాలెట్ అధికారి ప్రకటించారు.

ఈ 31 వ తేదీన పశ్చిమ బెంగాల్ బంద్

బంగ్లాదేశ్‌లో సైనిక పాలకుల హత్యాకాండకు నిరసనగా కార్మిక సంఘాల పిలుపు

కలకత్తా, మార్చి 28 : బంగ్లాదేశ్‌లో సైనిక అటవిక పాలకు నిరసనగా మార్చి 31 వ తేదీన పశ్చిమ బెంగాల్‌లో 24 గంటల బంద్ పాటించాలని కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ సంఘం పిలుపు ఇచ్చింది. స్వతంత్ర బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం తక్షణం గుర్తించాలని సమన్వయ సంఘం కోరింది.

బి. సి. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. యు. టి. యు. సి. లతో కూడిన ఈ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై, బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా వివిధ కార్మిక సంఘాలకు, రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేసింది.

సి. పి. సి. (కొత్త) అధ్యక్షుడు శ్రీ బి. జయసింగ్ నహర్ రాష్ట్ర ప్రజలకు ఒక విజ్ఞప్తిచేస్తూ మార్చి 29 వ తేదీన నిరసన దినం పాటించవలసిందిగా సూచించారు.

మనము నిరసనకు పూనుకొని, ఆలోచనా తమ తమ చళ్లపై చల్ల బెండలు ఎగిరి వేయవలసింది పజలకు చేసి విజ్ఞప్తి చేస్తున్నారు అని ఆయన నిన్న రాత్రి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

బొంబాయిలో ప్రదర్శన

బొంబాయి, మార్చి 28 : బంగ్లా దేశ్ ప్రజలకు మద్దతు తెల్పుతూ మార్చి 31వ తేదీన నగరంలోని కార్మికులు, విద్యార్థులు స్త్రీలు మధ్య తరగతి ఉద్యోగులు పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరుపుతారు.

వివిధ సామజిక, కార్మిక సంఘాల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై బంగ్లా దేశ్ సంఘీభావ సంఘాన్ని ఒకటి ఏర్పాటు చేసుకున్నారు.

వార్డెన్ రోడ్డు ప్రాంతంలోని పాకిస్తాన్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయం వద్ద నిన్న నిరసన ప్రదర్శన జరిగింది. రాష్ట్రీయ లోక్‌సేవ నిర్వహించిన ఈ ప్రదర్శనలో 4000 మంది జనం పాల్గొన్నారు.

—:o:—

యాహ్యాఖాన్ చర్యలకు భుట్టో మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 28: తూర్పు పాకిస్తాన్‌లో స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచివేయవలసిందని సైన్యానికి ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఇచ్చిన ఉత్తర్వులకు పశ్చిమ పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షులు శ్రీ జె. ఎ. భుట్టో మద్దతు తెలియచేశారు.

తూర్పు పాకిస్తాన్ విషయంలో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ తీసుకున్న చర్యలన్నీ కూడా దేశ శ్రేయస్సుకు అనుగుణమైనవే అని కరాచీలో నిన్న విలేకరుల సమావేశంలో శ్రీ భుట్టో పేర్కొన్నట్లు రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

తూర్పు భాగంలో, వేర్పాటు, ఫాసిస్టు సంకుచిత జాతితత్వంతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు షేక్ ముజిబుర్ రహమాన్ ప్రయత్నిస్తున్నట్లు శ్రీ భుట్టో ఆరోపించారు.

జాతీయ అసెంబ్లీని ఒకటి పశ్చిమ పాకిస్తాన్‌కు, ఇంకొకటి తూర్పు పాకిస్తాన్‌కు రెండుగా విడదీయాలని, ఒకటి ఢిల్లీమాబాద్‌లోను, రెండవది ఢాకాలోను సమావేశం కావాలనీ ప్రెసిడెంటు యాహ్యాఖాన్‌కు సమర్పించిన ముసాయిదా పథకంలో షేక్ ముజిబుర్ రహమాన్ సూచించారని శ్రీ భుట్టో తెలియ జేశారు. రాష్ట్రాల స్థాయిలో, అలాగ, అధికారం బదిలీ చేయబడాలని కూడా అవామీలీగ్ నాయకుడు కోరారని శ్రీ భుట్టో చెప్పారు.

రెండు వేర్వేరు రాజ్యాంగాలను తయారు చేయుటకు రెండు సభలు (కన్వెన్షన్స్) ఏర్పాటు కావాలని సూచన చేస్తూ అవామీలీగ్ పక్షపాతార్థం పాక్ అధ్యక్షుని సంప్రదాయాలతో జరిపిన సమావేశంలో, సూచించారని శ్రీ భుట్టో చెప్పారు. సుసంఘటితమైన సమాఖ్య (ఫెడరేషన్) ఏర్పాటు కోసం కాక, సమాఖ్య పాయలు మాత్రమే వుండే ఒక రకం సమాఖ్య (కాన్ఫెడరేషన్) ఏర్పాటు కోసం జాతీయ అసెంబ్లీ రాజ్యాంగ ముసుగు తయారు చేయాలని, అవామీలీగ్ వారు కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

తమ పీపుల్స్ పార్టీ మాత్రం జాతీయ అసెంబ్లీ ముందు సమావేశం అయి, సభాపతిని, ఉపసభాపతిని ఎన్నుకొని, కేంద్రం అజమాయిషీ వహించవలసిన విషయాలను నిర్ణయించాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

జాతీయ అసెంబ్లీ ఆమోదించే తీర్మానం రూపంలో అధికారం బదలాయింపు జరగాలని తమ పార్టీ కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

రైల్వే బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 28 : రైల్వే వోట్ అన్ అకౌంట్ బడ్జెట్ 545 కోట్ల రూపాయల మేరకు పార్లమెంట్ నిన్న ఆమోదం తెలిసింది.

రాజ్యసభ రెండు రైల్వే అప్రోప్రియేషన్ బిల్లులకు నిన్న ఆమోదం తెలిపింది. వీటికి లోక్‌సభ ఇదివరకే ఆమోదం తెలిపి ఉన్నది.

ఈ రెండు అప్రోప్రియేషన్ బిల్లులు ఆమోదింపబడుతున్నప్పుడు పార్లమెంటు సభ్యులపై రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్య చేసిన వ్యాఖ్యలకు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా అభ్యంతరం తెలిపారు.

శ్రీ హనుమంతయ్య రైల్వే పరిపాలన పార్లమెంటు సభ్యులు జోక్యం చేసుకోరాదని పార్లమెంట్ సభ్యులు అనధికారులనీ వారికి రైల్వే ఉద్యోగుల ప్రమోషన్లు, ట్రాన్స్ ఫర్లు మొద యినవాటితో సంబంధం లేదని అన్నారు. తమకు ముందున్న రైల్వేమంత్రి హయాంలో ఇట్టి ప్రమోషన్లు, ఉద్యోగుల నియామకాలకు సంబంధించి ఎం. పి. లు వ్రాసిన 3 వేల ఉత్తరాలుదాకా ఉన్నాయని ఆయన అన్నారు.

24 పరగణాల జిల్లాలో దౌర్జన్య సంఘటనలు

అయిదుగురి మృతి

కలకత్తా, మార్చి 28 : 24 పరగణాల జిల్లాలో నిన్న జరిగిన దౌర్జన్య సంఘటనలో, ఒక హోటలు సబ్—ఇన్‌స్పెక్టరు, ఒక కానిస్టేబిల్, ఇద్దరు నక్సలైట్‌లు, ఒక టీ కొట్టు యజమాని, మొత్తము అయిదుగురు మృతిచెందారు.

కలకత్తా పోలీసులకు చెందిన అమలు విభాగం (ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్రాంచి) సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జ్యోతిష్‌ధార పదవీవిరమణ చేయబోయే ముందు పెన్షన్లో ఉన్నారు.

24 పరగణాల జిల్లా బారాసత్ పోలీసు స్టేషను ఆజ్మాలుషీలకు బిఘాటు కాలనీలో అయన నివాసం గృహంలోనికి రివాల్వరులు పుచ్చుకుని అయిదుగురు వ్యక్తులు ప్రవేశించి, పీ రివాల్వరు ఇవ్వవలసిందని శ్రీ ధారాను గట్టిగా అడిగారు. శ్రీ ధారా తన రివాల్వరును ఇవ్వకపోవటంతో, దుండగులు 4 రవుండ్లు కాల్పులు జరిపారు. అందులో మూడు ఆయనకు తగిలినవి. ఆయనను వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. అయితే అర్ధరాత్రి అయిన కొంతసేపటికి ఆయన మృతిచెందారు.

తూర్పుపాక్ పట్టణాలపై బాంబింగ్: సమితిలో ఆందోళన

సమితిలోర్యాలయం, మార్చి 28 : తూర్పు పాకిస్తానులో బెంగాలీ ప్రజలు ఎలాగ దానికి పశ్చిమ పాకిస్తాన్ టాంజంబనడం విమానాలు కూడా విసుయోగిస్తుండడం పట్ల సమితి కార్యాలయ ప్రతినిధులు, పరిశీలకులు తీవ్రమైన ఆందోళనలోపాటు సంభ్రమాశ్చర్యాలు చెందారు.

అయితే యీ సంఘటనలను ఎవరూ అధికారయుతంగా గుర్తించుటకు తీసుకోవడం లేదు.

ప్రపంచవ్యాప్తంగా కార్మిక విప్లవాలు సమర్థించే కమ్యూనిస్టు భావాలు సహితం ఈ విషయంలో పాకిస్తాన్‌కి ప్రభుత్వాధిపత్య సహాయ పడడం పట్టలూరా కొందరు అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. తూర్పు పాకిస్తాన్‌లోని ప్రజా ఉద్యమాన్ని అణచివేయడానికిగాను తమ దేశం సూటిగా సైన్యాలను, వారి కవచరక్షణ సామగ్రిని పంపడానికి సైనా అనుమతిస్తున్నందుకు కొరు ఆందోళన వెలిబుచ్చారు.

అమెరికాలోని తూర్పు పాకిస్తాన్ లీగ్ వారు, వారి సానుభూతిపరులు నిన్న సమితి కార్యదర్శి ఉథాంట్ దృష్టికి యీ పరిస్థితి తెస్తూ సమితి 99వ నిబంధనాధికారం క్రింద యీ విషయాన్ని భద్రతామండలి ముందు తీసుకురావలసినదిగా కోరారు. అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణకు ముప్పువాటిల్లే ఏ పరిణామాన్ని గురించి అయినా భద్రతామండలి దృష్టికి యీ అధికరణక్రింద కార్యదర్శి తేవచ్చు. అయితే, ఇలాంటి చర్యకు సభ్యుల కనీస భద్రతా మండలి సభ్యులలో మద్దతు ఉంటేనే తప్ప కార్యదర్శి ఈ విధంగా వ్యవహరించలేడు.

ప్రస్తుతం తూర్పు పాకిస్తానులోని పరిణామాలకువాలాదేశాలు ఆందోళనచెందుతున్నప్పటికీ, బహిరంగంగానూ, అధికారయుతంగా గాని ఎవరూ ఏమీ చెప్పడం లేదు.

ఆఫ్రో—ఆసియా దేశాల చేత యీ విషయం కదలించాలని తూర్పు పాకిస్తాన్ లీగ్ ప్రయత్నిస్తోంది. పోర్చుగీస్, దక్షిణాఫ్రికా మాదిరిగా పాకిస్తాన్ ప్రభుత్వం జాతి హత్యకు పాల్పడిందని లీగ్ విమర్శిస్తోంది.

తూర్పు పాకిస్తానీయుల ప్రతినిధిగల రెండు రాత్రి భారత రాయబారి శ్రీ సమీరు కలిసి పరిస్థితిని గురించి చర్చించింది.

వాషింగ్టన్‌లోని పరిశీలకులు భావిస్తున్న విషయం ఏమంటే—బంగ్లా దేశ్ సైనికులు పాకీయులపై తన ఆయుధాలన్నా పశ్చిమ పాకిస్తాన్ సైనికులపట్లనే అయుధాలు ఉత్తమమైనవని, యుద్ధంలో ఇరువైపు అయ్యే అనకాశాలు అంతగా లేవని, అయితే నిరుపయోగ కోట్ల ప్రజల వ్యతిరేకతతో అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏలుబడిని పరిపాలన చేయగలదని ప్రభుత్వవర్గాలు. సైన్యం లేదు కనీస సౌకర్యాలను మాత్రం తన పరిధిలో ఉంచుకోగలదని భావిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్‌పై బాంబులు కూడా వేస్తున్నారంటే, పాకిస్తాన్ ప్రభుత్వ నిస్సహాయ స్థితి అర్థం అవుతున్నదని వ్యాఖ్యానించారు.

మంత్రి శ్రీ సిద్ధారెడ్డి

హైదరాబాద్, మార్చి 28 : ఇరిగేషన్ సాగు మంత్రి శ్రీ కేసిరెడ్డి సిద్ధారెడ్డి ఖమ్మంజిల్లా మధిర వెళ్లి కాలువలు ఖమ్మంపాడు, నిజాంపాలెం, ఇల్లూరు నెల్లి గుర్రకు తిరిగి వచ్చి సంచాయితీసమితి ఆఫీసులో శ్రీ ఎన్ వెంకటరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు. బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవాలలో పాల్గొంటారు 29వ తేదీ పురం వెళ్లి మధ్యాహ్నానికి రాజధాని చేరుతారు. 29వ కర్నూలు వెడతారు. మరునాడు మైలవరం ఆనకట్ట ప్రారంభోత్సవంలో పాల్గొని, పులిచెంద్ల కాల్వ స్కీము శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొని 31వ తేదీకి తిరువతి చేరతారు

III వ స్మాల్ కాజెస్ కోర్టు, మద్రాసు
దావా నెం. 6206/1970
వాది : వి. జి. పరదయ్య
ప్రతివాది : వి. నెల్లమరాజు
వి. నెల్లమరాజు S/o వెంకటరాజు ప్రస్తుతం గ్రామం, నివాసము తా. చిత్రాదు జిల్లా దావా 29—3—71 తేది క. 11 గం. కు నాయిదా పై కోర్టులో వేయబడియున్నదని తెలియజేయబడ్డారు.
టి. ఎ. ఖాదరు మార్, ఎడి తరఫు లాయర్

femina
YOUR FAVOURITE IRONS
DELUXE AUTOMATIC
SUPER AUTOMATIC
PRINCESS NON-AUTO
ELEGANT NON-AUTO
Distributors for Southern Zone :
MAHOMED EBRAHIM & CO. PVT. LTD.,
Mount Road, Madras; Brigade Road, Bangalore,
Abid Road, Hyderabad; M.G. Road, Ernakulam.

మైసూరులో మంత్రి వర్గం నిర్మాణ సమస్య

గవర్నర్‌కు ఎస్. ఎస్. పి. మద్దతుదార్ల రెండవ జాబితా

బెంగుళూరు, మార్చి 28 : శాసన సభ్యుడు శ్రీ ఎస్. బంగారప్ప, శాసన మండలి సభ్యుడు శ్రీ వై. ఆర్. పరమేశ్వరప్ప, (ఇద్దరు ఎస్. ఎస్. పి. సభ్యులు) మైసూరు గవర్నర్ శ్రీ ధర్మవీరను వేడు కలుసుకుని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. గోపాలగౌడా నాయకత్వాన ఇండిపెండెంట్ వర్గం ఏర్పాటు దేయదలచిన మంత్రివర్గానికి మద్దతు ఇచ్చే మరో ఆరుగురు సభ్యుల జాబితాను సమర్పించారు.

శ్రీ గౌడా గత శుక్రవారంనాడు గవర్నర్‌ను కలుసుకుని ఒక జాబితా సమర్పించారు. సంస్థా కాంగ్రెసు సభ్యులు సహా పంద మంది సభ్యులు మద్దతు ఇవ్వగలమని తమకు హామీ యిచ్చినట్లు ఆయన గవర్నర్‌కు తెల్పారు.

శాసనసభ్యులు తమ తమ జిల్లాల నుంచి తిరిగి వచ్చిన అనంతరం ఒకటి రెండు రోజులలో మరొక జాబితా సమర్పించగలమని శ్రీ బంగారప్ప గవర్నర్‌కు వేడు చెప్పారు.

నోట్—ఆసీ—అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంటు ఆమోదించిన అనంతరం మంత్రివర్గం ఏర్పాటు విషయమై శ్రద్ధ చూపగలమని గవర్నర్ తమకు చెప్పినట్లు శ్రీ బంగారప్ప అన్నారు.

నిజలింగప్ప వ్యాఖ్య

పరిస్థితులను బట్టి తమకు సముచితంగా తోచిన చర్యను గవర్నర్ తీసుకున్నారని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేయబడిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

కనీసం ఇప్పటికైనా మన మిత్రులు, తిరిగి పార్టీలో చేరవలసిన ఆవశ్యకతను గుర్తిస్తారు అని కూడా ఆయన అన్నారు.

—:o:—

రోనస్ చట్టం సవరణకు రాజ్యసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 28 : బోనస్‌లను పెంచే విధంగా బోనస్ చట్టాన్ని సవరించాలని ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు శ్రీ చిట్టబాను తెచ్చిన బిల్లును పెలక్టు కమిటీకి పంపాలన్న తీర్మానాన్ని రాజ్యసభ మొన్న తిరస్కరించింది.

ఈ తీర్మానానికి 46 వోట్లు వ్యతిరేకంగా 13 వోట్లు అనుకూలంగా రావటంతో ఈ తీర్మానం వీగిపోయింది.

అటు తరువాత రాజ్యసభ అధికార కార్యకలాపాలను కొంత తగ్గించుకొని నిన్నటికి వాయిదా పడ్డది. నిన్న త్వరగా సమావేశమైన సభవారు బడ్జెట్ పై చర్చ ప్రారంభిస్తారు. విస్తృత చర్చకు తరువాత అయ్యేటందుకు వీలుగా సభను త్వరగా వాయిదా వేయమని శ్రీ లోకనాథ్ మిశ్రా సూచించారు.

అంతకు పూర్వం జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, ప్రభుత్వం బోనస్ చట్టం ఎట్లా పని చేస్తున్నది పరిశీలించే చర్యలను ప్రభుత్వం తీసుకొనబడుతుందని ఆ దృష్టితో ఈ ప్రశ్నను ఆలోచించగలదని చెప్పారు.

ఢాకాలో జనరల్ టిక్కాఖాన్ కాల్పివేత

తూర్పుపాక్ సైనిక ప్రభుత్వ ప్రధానాధికారి: తీవ్ర గాయాలతో తప్పించుకున్నట్లు మరొకవార్త

అగర్తలా, మార్చి 28 : తూర్పు పాకిస్తాన్‌పై దండయాత్ర చేయడానికివచ్చి ప్రజలపై హత్యాకాండ జరుపుతున్న పశ్చిమ పాకిస్తానీయులు తమకు లొంగిపోవాలని స్వతంత్ర బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ నిన్న ఒక ప్రకటనలో హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్‌లో సైనిక చర్యలు నిర్వహించడానికి యాహ్యాఖాన్‌చే నియమించబడిన సైనిక ప్రభుత్వ ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ టిక్కాఖాన్ ప్రజలచే కాల్చి చంపివేయబడిన కొన్ని గంటల తర్వాత షేక్ పై విధంగా ప్రకటించారు.

జనరల్ టిక్కాఖాన్ ఢాకా నగరంలోకి వెళ్లి సేవలను పరిపుష్టం చేస్తుండగా ప్రజా ప్రతిఘటన పోరాటంలో కాల్చివేయబడ్డారు. సైన్యం స్వాధీనంలో వున్న ఢాకా రేడియో ఈ వార్తను ప్రకటించలేదు.

అజ్ఞాతంలో వున్న బంగ్లాదేశ్ రేడియో ఈ వార్తను, రెహమాన్ హెచ్చరికను ప్రకటించింది.

జనరల్ టిక్కాఖాన్ తీవ్రంగా గాయపడి తప్పించుకుపోయారని మరొక వార్త వచ్చింది.

టిక్కాఖాన్ గాయపడిన వార్త అబద్ధం

పాకిస్తాన్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28 : తూర్పు పాకిస్తాన్‌లో సైనిక శాసనం నిర్వహణాధికారి లెఫ్టినెంట్ జనరల్ టిక్కాఖాన్ నిన్న ఢాకాలో బాంబుల దాడిలో గాయపడినట్లు వచ్చిన వార్తలను పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం ఖండించింది.

ఈ వార్తలు పూర్తిగా అబద్ధపు, నిరాధారమని సైనిక శాసనం నిర్వహణాధికారులు పేర్కొన్నట్లు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

కొన్ని విదేశీ వార్తాసంస్థలు పేర్కొంటున్నట్లుగా తూర్పు పాకిస్తానులో పోరాటానికి సంబంధించిన వార్తలు పూర్తిగా నిరాధారమని ఢాకాలో నెలవడిన అధికార ప్రకటనను ఈ రేడియో ఉదహరించింది.

తూర్పు పాకిస్తానులో పరిస్థితి పూర్తిగా సైన్యం అదుపులో ఉన్నదని, అక్కడి త్వరితగతిని ప్రశాంత పరిస్థితి ఏర్పడుతున్నదని తెలియజేసింది.

చిటగాంగ్, కొమిల్లా, జెస్సోరులు అవామీలీగ్ ముద్దతుదారుల ఆధీనంలోనే వార్తలు కూడా ఈ రేడియో ఖండించింది. ఈ వార్తలు పూర్తిగా నిరాధారమని తెలిపింది.

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల ఉద్యోగులు మామూలుగా తమ పనులకు హాజరవుతున్నారని పునరుద్ఘాటించింది. పాకిస్తాన్ రేడియో, టెలివిజన్ సంస్థ ఉద్యోగులు తమ విధులను పునః ప్రారంభించారని, మామూలుగా కార్యక్రమాలు ప్రసారమవుతున్నవని తెలియజేసింది.

రహ్మాన్‌కు భావే అభినందనలు

వాగపూరు, మార్చి 28: పెద్ద ఎత్తున సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించినందుకు అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్‌ను సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే నిన్న అభినందిస్తూ, మహాత్మాగాంధి ప్రారంభించిన ఉద్యమంలో దీనిని పోల్చవచ్చునని పేర్కొన్నారు.

పిలిభాత్ వద్ద మహారాష్ట్ర సర్వోదయ మండల్ కార్యకర్త సభ్యుల సమావేశంలో వినోబా భావే ప్రసంగిస్తూ, తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న సంఘటనలు తనకు అత్యంత విచారం కలుగజేసినవన్నారు.

—:o:—

8 వ తరగతి పరీక్షా ఫలితాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 28: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమీషనర్ 1970 డిశంబర్‌లో నిర్వహించిన 8వ తరగతి పబ్లిక్ పరీక్షలో ఈ క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

ఇంగ్లీషులో ఉత్తీర్ణులయినవారు: 16 21 32 71 73 81 136 50 56 62 81 83 89 205 55 59 75 76 304 18 28 31 33 35.

ఇంగ్లీషు లేకుండ ఉత్తీర్ణులయినవారు: 9 11 33 46 49 72 72—ఎ 74 79 82 84 85 88 89 93 109 11 13 14 15 17 19 21 22 24 27 35 38 39 42 57 61 71 80 192 227 28 29 77 85 98 302 14 17 20 22 23 23—ఎ 26 29.

ఇంగ్లీషులో మాత్రం ఉత్తీర్ణులు: 3 10 47 75 80 100 04 06 272 74 78 91 321.

రాష్ట్ర శాసనమండలి వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిని సభ్యుల్లేక్కువ శ్రీ పిడతల రంగారెడ్డి మొన్న నిరవధికంగా వాయిదా వేశారు.

శాసనమండలిలో వివిధ పార్టీ సభ్యుల సంఖ్య ఇలా ఉంది. మొత్తం సభ్యులు 90 అధికార కాంగ్రెసు సభ్యులు 51, ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు—5, తెలంగాణా ప్రజాసమితి—7, భారతీయ జనసంఘం 5, సీపీఐ 3, డెమొక్రాట్ ప్రంట్ 6, సీపీఎం, డెమొక్రాట్లు—2, స్వతంత్ర—3, మితవాద కమ్యూనిస్టు—3, అతివాద కమ్యూనిస్టు—1, ఇండిపెండెంట్లు 5, ఖాళీలు 2.

పాకిస్తాన్‌లో తీవ్ర పోరాటం

(1 వ పేజీ తరువాయి

మంటలే కనిపించాయి. శుక్రవారం మధ్యాహ్నం ఢాకా నగరమంతా దగ్ధపటలమైనట్లు కనిపించింది. పోలీసులను సైన్యం విరాయుధం చేసినప్పుడు పోలీసులు ప్రతిఘటించినట్లు నమ్మిన వార్తలు ధృవపడలేదు.

శుక్రవారం రాత్రికి ఢాకా నగరం స్తబ్ధగాత్రులతో నిండిపోయింది. అనేక చోటులు నిర్మానుష్యంగా వున్నవి. సైనిక దళాలు మాత్రమే కనిపించాయి. గురువారం రాత్రి వరకు పై ఇంగ్లీషు; అని వినాదాలు చేస్తూ సంగీతపుట్టు ప్రదర్శనలు జరుపబడిన ఈ నగరంలో శుక్రవారం రాత్రికల్లా నిశ్శబ్దం అవలంబించింది.

విదేశీ పాత్రికేయులు విమానాశ్రయానికి చేరగానే ఒక పంజాబీ సైనికుడు తన రైఫిల్‌ను ఎక్కుపెట్టి చూపి, నవ్వుతూ బంగ్లాదేశ్ హత్యమారిపోయింది అని వ్యాఖ్యానించాడు.

శుక్రవారం సాయంత్రం 6—30 గంటలకు విదేశీ విలేకరులు ఇంటర్‌కాంటినెంట్ హోటల్‌లో తమ పెట్టె పడుపుకుని వెళ్లిపోవడానికి ముప్పావుగంట వ్యవధిఇచ్చారు. అప్పటివరకూవారు వ్రాసుకున్న వార్తలగల నోట్ పుస్తకాలను సైనికులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి వీళ్ల, ఆపరం పరా చేయకుండా శనివారం ఉదయం నాలుగు గంటలకు విమానం ఎక్కించి కరాచీకి పంపి వేశారు.

కరాచీలో మళ్లీ ఈ విలేకరులను సైనికులు సోదా చేశారు. ఒక పద్ద రెహమాన్ జీవిత సంగ్రహంగల నోట్సు దొరికింది.

విదేశీ విలేకరులు ఢాకాలోని హోటల్‌లో వుండగా పాక్ సైనికులు కాగడాలు చేత పట్టుకుని కనిపించిన బంగ్

తూర్పు పాకిస్తాన్ పరిణామాలపై తగిన సమయంలో ప్రభుత్వం నిర్ణయం

లోక్‌సభలో ప్రధాని శ్రీమతి గాంధి హామీ

న్యూఢిల్లీ మార్చి 28 :

తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాలపై ప్రభుత్వం తగిన సమయాలలో తగు నిర్ణయాలను తీసుకోగలదని లోక్‌సభకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి హామీ ఇచ్చారు.

విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ చేసిన ప్రకటనపై సభ్యులు ఆసంతృప్తి వ్యక్తం చేయగా, శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ, భారతదేశంతో సంబంధాల మాట అలా ఉంచి, పాకిస్తాన్‌కు పటిష్ఠం చేసుకొనడానికి సంబంధించి తూర్పు పాకిస్తానులో మంచి అవకాశం పోయిందన్నారు. దారుణమైన రీతిలో ఈ అవకాశం పోయిందనీ, ఈ దారుణాన్ని గురించి మనం చెందుతున్న ఆందోళనను వర్ణించడానికి మాటలు చాలవనీ ప్రధాని చెప్పారు.

ప్రధానమంత్రి తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు : పాకిస్తాన్ జాతీయ శాసనసభకు షేక్ ముజిబుర్ రెహ్మాన్ నాయకత్వంలోని అవామీలీగ్‌కు వోటు వేయడంలో తూర్పు పాకిస్తాన్ ప్రజలు ఒకే త్రాటిపై నడిచారు. ఆ పార్టీని వారు ముక్తకంఠంతో బలపరిచారు. ఈ పరిణామానికి భారతదేశం హర్షించింది. మరో దేశం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలన్న ఉద్దేశంతోకాక, మనం ఎప్పుడూ ఈ విలువలకు కట్టుబడి ఉన్నాం గనుకనే హర్షించాం.

పాకిస్తాన్‌లో ఎన్నికలవల్ల కలిగిన పరిణామాలు మనం(భారత, పాకిస్తాన్ దేశాలు) సన్నిహితం కావడానికి, మన ప్రజలకు మరింత సేవ చేయడానికి, పూర్తిగా కొత్త పరిస్థితిని సృష్టించడానికి దారి తీయగలదని మనం ఆశించాం.

ఈ పరిణామాలను ప్రభుత్వం నీతి సంతవరకు ఎప్పటికప్పుడు తెలుసుకుంటోంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఇంతకుమించి చెప్పడం సాధ్యంకాదన్న విషయాన్ని సభ్యులు అర్థం చేసుకోగలరనే నా నమ్మకం. తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాలను తట్టుకొనడానికి తగిన నిర్ణయాలను ప్రభుత్వం సరి అయిన సమయములో తీసుకోగలదు. పైగా అలా చేయడం చాలా ముఖ్యంకూడా.

సమయం మించిపోయిన తరువాత తీసుకొనే నిర్ణయాలవల్ల ప్రయోజనంలేదు.

ప్రభుత్వం సిద్ధాంతాల దృష్ట్యా స్వయం నిరపేక్షనీ, అంతర్జాతీయ మర్యాదలను పాటించవలసి ఉన్నదనీ ప్రధాని అన్నారు.

తూర్పు పాకిస్తానులో భారీయెత్తున జరుగుతున్న హత్యాకాండకు వ్యతిరేకంగా జాతి హత్య నిరోధక బృందం క్రింద భారతదేశం చర్యలు తీసుకోవాలని సభ్యులు చేసిన సూచనను ప్రస్తావించి, ప్రతిపక్ష నాయకులతో తాము జరిపిన చర్చలలో హత్యాకాండ సమస్య వచ్చిందన్నారు.

ఈ పరిణామాలపై సభ్యుల ఆందోళనతో ప్రభుత్వం పూర్తిగా పాలుపంచుకుంటోంది. స్వాతంత్ర్యం అవిభక్తమైనది. దాదులపడే వారిని మనం సమర్థిస్తున్నాం. కాని ప్రస్తుతం ప్రభుత్వం ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. ప్రతిపక్షాలతోకూడా ఎప్పటికప్పుడు సంప్రదిస్తాను. అందువల్ల వారి సూచనలను ప్రభుత్వం తెలుసుకొనగలదు అని శ్రీమతి గాంధి చెప్పారు.

తూర్పుపాక్‌లోని పరిణామాలు: భారత ప్రభుత్వ ఆందోళన

అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో సహాయం: భారత్ వైఖరిపై స్వరన్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28 : తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాలపై భారత ప్రజలు, ప్రభుత్వం తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నిన్న లోక్‌సభలో చెబుతూ, అంతర్జాతీయ సంస్థలతోపాటు ఆ ప్రాంతం ప్రజలకు సహాయం చేయడానికి భారతదేశం సిద్ధంగా ఉన్నదని ప్రకటించారు.

శ్రీ స్వరన్‌సింగ్ లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ, తూర్పు పాకిస్తానులో హింసాయుత పోరాటం సాగుతున్నదనడంలో అనుమానం లేదన్నారు. తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ సైన, రాష్ట్ర పోలీసులుసైన, ప్రజల సైన పాకిస్తాన్ సైనికుల దాడి ప్రారంభమైన తరువాత, అనేకమంది చనిపోయినట్లు అక్కడినుంచి వస్తున్న వార్తల్లో తెలుస్తోందన్నారు.

ఈ దారుణ పరిణామంవల్ల భారత ప్రభుత్వ ఆందోళనను శ్రీ స్వరన్‌సింగ్ వ్యక్తం చేస్తూ, ఆ ప్రాంత ప్రజల ఆశయాలను సఫలం చేయడానికి దారితీసే ప్రజాస్వామ్య పరిష్కారాన్ని అనుసరించడం ఇప్పటికీ సాధ్యమేనన్నారు.

నిన్న అంతకుపూర్వం మంత్రివర్గం సమావేశమై తూర్పు పాకిస్తాన్ సంఘటనల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, సరిహద్దు ప్రాంతాలలో యీ సంఘటనల ప్రభావాన్ని గురించి చర్చించింది. లోక్‌సభలో శ్రీ స్వరన్‌సింగ్ చేయవలసిన ప్రసంగపాఠాన్ని కూడా మంత్రివర్గం ఆమోదించింది.

తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాలపై ప్రతిపక్ష నాయకులతో ప్రధానమంత్రి సుమారు గంట సేపు చర్చలు జరిపారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా వ్యవహరించరాదని అన్ని పార్టీలవారు అంగీకరించారు.

శ్రీ స్వరన్‌సింగ్ లోక్‌సభలో ప్రకటన చేస్తూ, తూర్పు పాకిస్తానులోని పరిణామాలకు ప్రభుతం తీవ్రమైన ఆందోళన చెందుతున్నదని చెప్పారు.

పాకిస్తానులో ప్రజాస్వామ్య పద్ధతి సహజంగా అమలులోనికి రాగలదనీ, ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని ప్రజా ప్రతినిధులు రూపొందించగలరనీ భారతదేశం ఆశించిందన్నారు. ప్రశాంత వాతావరణం ఏర్పడడానికి మారుగా దారుణమైన సంఘటనలు జరుగుతున్నాయన్నారు.

తమకందిన సమాచారాన్నిబట్టి, తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ సైన, రాష్ట్ర పోలీసులసైన, ప్రజలసైన యీ నెల 25వ తేదీ అర్ధరాత్రి నుంచి పాకిస్తాన్ సైన్యం చర్య తీసుకొనడం ప్రారంభించిందన్నారు.

అంతర్జాతీయ మానవతా సంస్థల సభ్యులతో సంప్రదించి, తూర్పు పాకిస్తాన్‌లో బాధలకు గురి అయిన అమాయక ప్రజ

(మిగతా 5 వ కాలంలో)

తూర్పు పాక్‌లో 10,000 మంది మృతి

గౌహతి, మార్చి 28 : తూర్పు పాకిస్తాన్‌లోని పలుప్రాంతాలలో సైన్యం పాకిస్తాన్ దళాలు టాంకులతోను, శతఘ్నులతోను ఐరిసి బాల్బులతో విచ్చల విడిదాడులు సలిపేటంతకిక్కైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారని సరిహద్దులలో విశ్వసనీయంగా తెలిసింది.

పాక్ సైన్యాధికారులు నిరాయుధులైన ప్రజలను హతమార్చడానికి ఉత్తర, వాయవ్యగంజు, చిటగాంగ్, కొమిల్లాలలోను, సరిహద్దు పట్టణాలైన రంగపూర్, ఖుల్నా, జెసోర్‌లలోను టాంకులు, శతఘ్ని దళాలు వినియోగించారు.

చిటగాంగ్ పట్టణంలో వందలు సంఖ్య అత్యధికంగా పుట్టినరి గ్రామాలలోనుంచి వచ్చిన వారితో పదో మజూరు 1500 మంది మరణించినట్లు కాల్పులను గురి అయినప్రాణాలు విడిచారు. వీరు లుంగీలు, బనీయన్లు మాత్రమే ధరించిన యువకులని పేర్కొనబడింది.

విముక్తి సైన్యంలోని వారిమధ్య (రెహమాన్ ముక్తిదళాలు) తుపాకులు,గొడ్డళ్లు, లాఠీలు, కత్తులు వున్నాయని తెలియవచ్చింది.

తూర్పు పాకిస్తాన్‌లోని దాదాపు అన్ని నగరాలలోను భారీ ఎత్తున వీధి పోరాటాలు కొనసాగుతున్నట్లు వార్తలు వచ్చాయి.

అఖౌరా పనిసంలో గల పెద్ద వంతెన విముక్తి దళాలు ధ్వంసం చేశాయి. అనేకచోట్ల రోడ్లకు గండికొట్టారు. రైలు పట్టాలు పీకివేశారు. దీనివల్ల పశ్చిమ పాక్ దళాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి తమ అదుపులో వున్నట్లు సైన్యాధికారులు ప్రకటించారు.

విముక్తి దళానికి చెందిన 200 మంది యువకులు నాడియా జిల్లాలోని సరిహద్దులో గల జిడే అనే పట్టణానికి వచ్చి ఆయుధాలు కావాలని కోరుతున్నారు. నాడియా జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఈ వార్త తెలియగానే జిడే పట్టణానికి వెళ్లారు.

చిటగాంగ్ రేడియో కేంద్రం స్వాధీనం

చిటగాంగ్‌లో రేడియో కేంద్రం సైన్యం ఆధీనంలో ఉన్నది. ఇక్కడ విప్లవ పోరాటం జరిగిన అనంతరం విముక్తిదళాలు రేడియో కేంద్రాన్ని స్వాధీనపరచుకున్నవి.

పాకిస్తాన్ యుద్ధ విమానాలకు ఇంధనం కొరత ఏర్పడింది. పాక్ ప్రభుత్వం ఇంధన సహాయం చేయవలసిందిగా బర్మా ప్రభుత్వాన్ని కోరిందని, ఇందుకు బర్మాప్రభుత్వం అంగీకరించినదని తెలుస్తున్నది.

ఈ లోపుగా పశ్చిమ పాకిస్తాన్‌నుంచి మరిన్ని సేనలు తూర్పు పాకిస్తాన్‌కు తరలి వస్తున్నవి. తూర్పు పాకిస్తాన్‌లో వంతెనలు కూల్చి వేయబడినందున, రైలు పట్టాలు తొలగించబడినందున పశ్చిమ పాక్ సైన్యం పట్టణాలను దాటి వెళ్లలేక పోతున్నది.

26 తేదీ రాత్రి పెద్ద పట్టణాలలో పోరాటం జరిగి ఉభయపక్షాలలోను 3500 మంది మరణించి వుంటారని అంచనావేయబడింది.

బంగ్లాదేశ్ నిముక్తియోధులు మొత్తం మీద ఇప్పటికి బహు వేల మంది మరణించి వుంటారని గౌహతికి వార్తలు వచ్చాయి.

'బయస్రా' పద్ధతిలో అణచివేత పథకం

తూర్పు పాకిస్తాన్‌కు ఆహార సరఫరాలు లేకుండా చేసి బయస్రా యుద్ధం పద్ధతిలో అణచి వేయాలని పశ్చిమ పాకిస్తాన్ సైన్యాధికారులు ముందుగానే పథకం రూపొందించినట్లు తెలియవచ్చింది.

గత నెలరోజులుగా చిటగాంగ్ రేవును సేనలు, ఆయుధాలను తరలించడానికి ఉపయోగించారు.

రెహమాన్ అరెస్టు వార్త అబద్ధం

ముజిబుర్ రెహమాన్‌ను, ఆయన సహచరులు మరి అయిదుగురిని మొన్న రాత్రి సైన్యం అరెస్టు చేసినట్లు పాక్ రేడియో ప్రకటించిన వార్త నిజం కాదని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

కీలక నిర్బంధమైనకొమిల్లాను విముక్తి దళాలు స్వాధీనపరచుకున్నవని కూడా ఈ రేడియో నొక్కిచెప్పింది.

లోక్‌సభలో ప్రస్తావన

షేక్ ముజిబుర్ రెహమాన్ అరెస్టు అయినట్లు పి. టి. ఐ. ప్రకటించిన వార్తను నిన్న లోక్‌సభలో సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ చదివి వినిపించారు.

కాని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ వార్త నిజానిజాలు తెలియవని, పాకిస్తాన్ రేడియో వార్త మాత్రమే మనకు తెలుసునని అన్నారు.

పాకిస్తాన్ రేడియో వార్తను సభలో చదివినందుకు సభ్యులు పిగ్గు, పిగ్గు అని కేకలు వేశారు. ఈ వార్త నిజం కాబోదని అరిచారు.

రెహమాన్ అరెస్టయినదీ లేనిదీ తాము చెప్పలేమని, ఇది పాకిస్తాన్ ప్రచారపు ఎత్తుగడ కావచ్చునని ప్రధానమంత్రి అన్నారు. ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న పూనాలో ఒక ప్రకటన చేస్తూ బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం సమస్యను దక్షిణ రాజ్యసమితికి తీసుకువెళ్లాలని భారతప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

యాహ్యాఖాన్ పైశాచిక కృత్యాలను భారత పార్లమెంటు ఖండిస్తూ తీర్మానించాలని ఆయన కోరారు.

"బంగ్లాదేశ్‌ను గుర్తించి సహాయం చేయాలి"

పార్లమెంటు ఉభయ సభలలో చర్చ సందర్భంగా సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 28 : ప్రజాస్వామిక విప్లవం ద్వారా తమ ప్రజాస్వామిక హక్కులను ప్రకటించుకొనడానికి ప్రయత్నిస్తూ, రక్త అన్నాణం చేస్తున్న బంగ్లా దేశ ప్రజల సర్వ విధ్వంసకర లోకక్రమానికి ఆన్ని పార్టీల సభ్యులు సంఘీభావం వ్యక్తం చేశారు.

జాతి హత్య నిరోధక బృందం క్రింద భారతదేశం తమ చర్యలు తీసుకోవాలనీ, దక్షిణరాజ్యసమితితోనూ, ఇతర అంతర్జాతీయ వేదికలతోనూ బంగ్లా దేశ ప్రజలకు సిద్ధతను ప్రకటించాలనీ సభ్యులు సూచించారు.

ఇండోనేసియా విషయమై ఆ దేశం స్వాతంత్ర్య సమయంలో ఏర్పాటు చేయబడిన ఆసియా సంబంధాల మహాసభ పద్ధతిలో భారతదేశం అంతర్జాతీయ మహాసభను ఒకటి ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు సూచించారు.

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్ సింగ్ ఒక ప్రకటన చేసినతరువాత పార్లమెంటు పద్ధతికి భిన్నంగా సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు సభాపతి అవకాశం కల్పించారు. మంత్రి తమంతట తాము ఒక ప్రకటన చేసిన అనంతరం ప్రశ్నలు అడిగేందుకుగాని, అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకుగాని సభ్యులను సాధారణంగా అనుమతించడం జరుగదని సభాపతి పేర్కొన్నారు. అయితే ప్రధాన మంత్రి హాజరైనప్పుడు ఆయన అనుమతి యింత సడుపాటుం కల్పించారు.

సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ, తూర్పు పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వానికి, తమ ప్రజాస్వామిక హక్కులను ప్రకటించుకొనడానికి ప్రయత్నిస్తున్న ప్రజలకు మధ్య పోరాటం జరుగుతున్నదన్నారు. పశ్చిమ పాకిస్తాన్ సైనిక దళాలు పాశవికంగా జరుపుతున్న దాడిని మనం గర్హిస్తున్నాం. బంగ్లాదేశ్ ప్రజల పోరాటానికి హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నాం. అని కూడా ఆయన అన్నారు.

సరిహద్దు దాడిని పచ్చే కాందిశీకులకు ఆశ్రయం, సహాయం సమకూర్చవలసిన మన్నదనీ భారత దేశం ఎదుర్కొనవలసి రావచ్చునని, వారికి సర్వవిధాల సహాయపడేందుకు ఏదో ఒక సంస్థ ఏర్పాటు కావలదని తాము ఆశిస్తున్నామనీ శ్రీ గోపాలన్ అన్నారు.

స్వాతంత్ర్యంకోసం తాము జరుపుతున్న పోరాటానికి సహాయ సహకారాలు కోరుతూ షేక్ ముజిబుర్ రహ్మాన్, ఆఫ్రికా, ఆసియా రాజ్యాలకు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి క్రమేపి సమస్త బంగ్లా దేశ స్వాతంత్ర్యానికి మద్దతు ఇచ్చే విషయం కూడా ఆలోచించవలసి ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు.

సి. పి. ఐ. ప్రతినిధి శ్రీ హిరన్ ముఖర్జీ ప్రసంగిస్తూ బంగ్లా దేశ్‌కు చెందినవారు ఈ సభలో చాలా మంది ఉన్నారు. ఆ బంగ్లా దేశ్ ఇప్పుడు సమాధి గాయాలతో రక్తతర్పణం గావిస్తోంది. చరిత్రలో మనం ఎన్నడూ కని విని ఎరుగని విధంగా ప్రజలు విప్లవం సాగిస్తున్నారు. ఆటవికతపం తప్ప మరేమీ ఎరుగనివారు వారిని శిక్షించడానికి ప్రయత్నిస్తున్నారు అని అన్నారు.

తూర్పు బెంగాల్‌లో జరిగింది ప్రజాస్వామ్యానికి మానవుని సభ్యతకు విరుద్ధమైనది అని ప్రభుత్వం చేసిన నిర్ణయమైన ప్రకటనకంటే ఎంతో గణనీయమైనది. అది ప్రజాపోరాటంతో జరుగుతున్నవిప్లవం ఎన్నికల చరిత్రలోనే కని విని ఎరుగనంతటి అత్యధిక సంఖ్యాబలంతో ప్రజలు స్వయం నిర్ణాయక హక్కులతో కూడిన రాష్ట్రం కావాలని కోరుకున్నారు. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసిన పద్ధతికి కనీసం మహాత్మాగాంధి పేరు చెప్పుకునే దేశమైనా జోహార్లు అర్పించాలి. ప్రభుత్వం ఈ పరిస్థితిని మరింత బాగా అవగాహన చేసుకోవాలి. పనిలోపనా, తదితర వేదికలలోనూ తూర్పు బెంగాల్ సమస్యలను ప్రస్తావించాలి అని కూడా ఆయన అన్నారు.

శ్రీ చింతామణి పాణిగ్రహి (కొత్త కాంగ్రెసు) మాట్లాడుతూ బంగ్లా దేశ్ ప్రజలు దారుణమైన బాధలకు లోనవుతున్నందుకు ప్రభుత్వానికి, దేశ ప్రజలకు కలుగుతున్న ప్రగాఢ మనోవ్యథను వ్యక్తం చేయడానికి విదేశీ వ్యవహారాల మంత్రి చేసిన ప్రకటనకు తోడుగా ప్రధాన మంత్రి కూడా ఒక ప్రకటన చేయగలరని ఆశిస్తున్నామన్నారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి బయలుదేరి

మిగతా 4 వ పేజీలో

3 వ కాలం తరువాయి

లకు సహాయం చేయడానికి భారతదేశం సిద్ధంగా ఉన్నదని ప్రకటిస్తూ, ఆ ప్రాంతం ఇటీవల ప్రకృతి వైపరీత్యానికి గురయినప్పుడు భారత దేశం సహాయంచేసినవిషయాన్ని శ్రీ స్వరన్ సింగ్ గుర్తు చేశారు.

శ్రీ స్వరన్‌సింగ్ ఇంకా ఇలా పేర్కొన్నారు మార్చి 26వ తేదీ ఉదయం డాకా రేడియో స్టేషన్‌ను సైన్యం స్వాధీనం చేసుకొంది. అనంతరము 15 సైనిక శాసన నిబంధనలను యీ రేడియో ప్రకటించింది. సమస్త రాజకీయ కార్యకలాపాలపైన, సభలపైన, ఊరేగింపులపైన, ఉపన్యాసాలపైన, నినాదాలపైన నిషేధం విధించారు. వార్తలపై సెన్సార్ షిప్ విధించారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలను అణచివేయడానికి రెండు డివిజన్‌లకుపైగా సైన్యాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం వినియోగిస్తోంది.

ఉగాది శుభసందర్భంలో
నిర్మాతలకూ, ఎగ్జిబిటర్లకు, అభిమాన ప్రేక్షకులకూ శుభాకాంక్షలు అందజేస్తున్నాం!
విజయవంతంగానడుస్తున్నచిత్రం!
రాజూ పిక్చర్స్‌వారి
కత్తికి కంకణం
దర్శకత్వం: K.S.R.దాసు
త్వరలో!
కేశినేని మూవీస్‌వారి
బంగారు కుటుంబం
దర్శకత్వం: K.S.R.దాసు
బుకింగుకు సిద్ధంగాఉన్న యితర తెలుగు చిత్రాలు:
సంపూర్ణరామాయణం, ముద్దుబిడ్డ, ఎం.ఎల్.ఏ, అత్తా ఒకింటికోడలే, ఈడూ జోడూ, ఉయ్యాలజంపాల, పెద్దకోడలు, నిరపరాధి, మజ్జూర్ (హిందీచిత్రం)
వివరములకు:- విజయశ్రీ పిక్చర్సు
ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ & సైనాక్రియేటర్సు
మదనపల్లి. (చిత్తూరుజిల్లా)

వ్యాధుల నుండి సర్వస్వాతంత్ర్యము
వ్యాధులను అధిగమించి, మానవుల జీవితాలను అర్థవంతం చేయడానికి తమ జీవితములను అంకితంచేసిన మన దేశమునందలి స్త్రీ పురుషులందరు నిత్య పోరాటంలో నిమగ్నులై వున్నారు. ఈ యోధులు మనుషులకంటే అయుష్మంతమైన విజయములు సాధించి, జాతీయ ఆరోగ్య ప్రమాణములను మెరుగుపర్చియున్నారు. అయితే వ్యాధులనుండి స్వాతంత్ర్యమును మనము సాధించామని చెప్పుకొనుటకు మాత్రం యిప్పుడిప్పుడే సమయం రాలేదు.
భారతదేశ పవిత్ర ఔషధ విధానమైన ఆయుర్వేద సిద్ధాంతాల ప్రకారము స్వచ్ఛమైన ఔషధములను తయారు చేయుటద్వారా, శాస్త్రీయమైన సిద్ధాంతాలద్వారా వ్యాధి నివారణోపాయములకై తమ జీవితములను అంకితం చేసియున్న స్త్రీ పురుష శ్రేష్ఠులతో మేము కూడా కలసి మెలసి పనిచేయువారమైనందుకు తెలుపుటకు మిక్కిలి హర్షిస్తున్నాము.
నేడు ఈ సంస్థ స్థాపకులైన స్వర్గీయ వైద్యరత్నం పి.ఎస్. వారియర్ వారి 102వ వార్షిక జన్మదినము. ఈసంస్థ స్థాపకులగౌరవార్థం మేము ఆయుర్వేద ఔషధ ఉత్పత్తిలో వారిగొప్ప ఆదర్శములనే అనుసరించి పని చేయుగలమని మంగళవారు నేడు ప్రమాణంచేయుచున్నాము.
The late Vaidya Ratnam P. S. VARRIER
వైద్యరత్నం పి. ఎస్. వారియర్స్
ఆర్య వైద్యశాల
ఆయుర్వేద సౌందర్యదళములు, కొత్తకోట్టై. (కేరళ స్టేట్)
THE ARYA VAIDYA SALA KOTTAKKAL

ఇంకా మూడు రోజులు మాత్రమే
గ్రేట్ వోరియంటల్ సర్కస్
భీమవరంబుధవారం మార్కెట్ దగ్గర (ఫోన్: 210)
రోజూ 2 ఆటలు
సా, 6—45, రా. 10—00 గం.కు
31—3—71 బుధవారం భీమవరంలో మా ఆఖరి ప్రదర్శనలు
3—4—71 శనివారం రాత్రి 8 గంటలకు గుడివాడ బస్సుస్టాండు వద్ద బ్రహ్మాండమైన ప్రారంభం!

చూడండి, మీకే తెలుస్తుంది...
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్!
పరిశుభ్రతను చూడండి. బట్టలను ఆరడు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్ళు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ బొక్కెట్లు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!
భారీకయే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బార్స్‌కి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.
Tinopal
Verley
® టినోపాల్ కె.ఆర్. గెగి ఎస్.ఎ. లాజ్ స్విట్జర్లాండ్‌వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.
సుహృద్ గైగి లిమిటెడ్, పి.ఓ బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.
Shilpi HPMA-12/70 Tel

వివా
రెండు విధములుగా ఆరోగ్యమును కలిగించే పౌష్టికము
పగలంతా ఎంతో శక్తి... రాత్రంతా సుఖమైన విశ్రాంతి
వివా త్రాగండి—వేడిగా, చేక వల్లగా, పిల్లలో చేక పాలతో! మాల్ట్, గోధుమ మరియు ప్రోటీనులతో పుష్టివంతముగా చేయబడినదే వివా. అది స్నాయువులను బలపరుస్తుంది, నరములకు ఉపశమనమును కలిగిస్తుంది, తంతరములకు నేడదేరుస్తుంది.
ప్రొద్దున్న వివా త్రాగుతే రోజంతా ఉత్సాహముగా ఉంటారు! రాత్రి వివా త్రాగుతే గాఢముగా నిద్రపడుతుంది!
వివా సులభముగా జీర్ణమవుతుంది. అది రోగులకు, రోగము నుండి కోలుకొంటున్న వారికి ప్రత్యేకముగా సిఫారసు చేయబడినది.
తుచిగా ఉంటుంది కమ్మగా— పుష్టినవుతుంది త్వరగా!
VIVA
The Double-Action Health Food
FORTIFIES YOU FOR THE DAY RELAXES YOU FOR THE NIGHT
భారతదేశములో తయారుచేయువారు:
జగన్ జీత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
హోమ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ ఏజెన్సీ
Shilpi J.I. 28-71 Tel.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3
Editor: S. Sambiru Prasad. Phone: Vijayawada 5667 & 5226